జూన్ 2011

*Magazine on Low External Input Sustainable Agriculture*
*Compilation of selected translated articles into Telugu*

# LEISA INDIA

# లీసా ఇండియా

## తెలుగు ప్రత్యేక ప్రచురణ



# లీసా ఇండియా

జూన్ 2011 సంచిక 1

ఈ సంచికలోని వ్యాసాలు లీసా ఇండియాలో ప్రచురితమైన ఆంగ్ల వ్యాసాలనుండి ఎంపిక చేయబడ్డవి.

ఎయమ్ఇ ఫౌండేషన్

నం. 204, 100 ఫీట్ రింగ్ రోడ్, మూడవ స్టేజ్, బనశంకరి, బెంగళూరు – 560 085

ఫోన్ : +91– 080 – 26699512
+91– 080 – 26699522

ఫ్యాక్స్ : +91–080–26699410

e mail: amebang@giasbg01.vsnl.net.in

ఇండియా డెవలప్‌మెంట్ గేట్‌వే ఇనిషియేటివ్

చిరునామా : సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సి–డిఏసి), జెఎన్‌టియు క్యాంపస్, కూకట్ పల్లి. హైదరాబాద్ – 500 085

ఫోన్ : +91 040 23150115

e mail: indg@cdac.in

లీసా ఇండియా

ఆంగ్లంలో లీసా ఇండియాను ఎయమ్ఇ సంస్థ వారు ఇలియా వారి సహకారంతో ప్రచురించుచున్నారు.

చీఫ్ ఎడిటర్

కెవియస్ ప్రసాద్

మేనేజింగ్ ఎడిటర్

టియమ్ రాధ

అనువాదం

ట్రాన్స్‌లేషన్ కన్సార్షియం ఆఫ్ ఇండియా డెవలప్‌మెంట్ గేట్‌వే ఇనిషియేటివ్

అనువాద సమన్వయం

అరుణకుమార శివరాయ, ఎయమ్ఇ ఫౌండేషన్

అడ్మినిస్ట్రేషన్

యమ్. శోభా మయ్య, ఎయమ్ఇ ఫౌండేశన్

డిజైన్ లేఔట్

బేళూరు సుదర్శన

అచ్చు ప్రతి దిద్దుబాటు

సుగుణశ్రీ మద్దాల

ముద్రణ

స్పాన్ ప్రింట్, బెంగళూరు

కవర్ ఫోటో

పేరుశనగలో పేలిక పంటగా రాగి

ఫోటో

కె. జయరాజ్

## లీసా మేగజైన్

ఇతర ఎడిషన్లు

లాటిన్ అమెరికన్, ఇండొనేసియన్, వెస్ట్ ఆఫ్రికన్ బ్రెజిలియన్ మరియు చైనీస్ ఎడిషన్

## లీసా ఇండియా మేగజైన్

ఇతర ప్రాంతీయ ఎడిషన్లు

హిందీ, ఒరియా, తమిళ్ & కన్నడ

ఈ మేగజైన్ నందలి అంశముల సాధ్యమైనంత ఖచ్చితత్వాన్ని కలిగి వుండుటకు ఎడిటర్లు అన్ని జాగ్రత్తలను తీసుకోవడం జరిగినది. వ్యక్తిగతంగా వ్రాసిన ఆర్టికల్స్‌కు ఆ రచయితలే బాధ్యత వహించెదరు.

ఈ మేగజైన్ లోని ఆర్టికల్స్ ను ఫోటో కాపి తీసి మిగతా వారికి ఇవ్వడాన్ని ఎడిటర్స్ ప్రోత్సహిస్తారు.

## లీసా LEISA

www.leisaindia.org

లీసా అంటే తక్కువ ఉత్పాదకాలను ఉపయోగించి చేసేటటువంటి సుస్థిర వ్యవసాయం. ఇది సామాజిక మరియు సాంకేతిక పరమైన విషయాలను జోడించి రైతులు పర్యావరణాన్ని పరిరక్షిస్తూ తమ యొక్క ఉత్పాదకత మరియు ఆదాయాన్ని పెంచుకొనుట గురించి పనిచేస్తుంది. లీసా అనునది స్థానిక వనరులను మరియు సహజ ప్రక్రియలను సరియగు విధంగా ఉపయోగిస్తూ అవసరమైతేనే బాహ్య ఉత్పాదకాలు (ఇన్‌పుట్స్) ఉపయోగించుకొనుట గురించి తెలియజేస్తుంది. ఇది స్త్రీ పురుష రైతులు వారి విజ్ఞానం, నైపుణ్యం, విలువలు, సంస్కృతి మరియు సంస్థల ఆధారంగా సాధికారితను సాధించి భవిష్యత్‌ను నిర్మించుకొనుట కొరకు ఉపయోగపడుతుంది. అంతే కాక లీసా అనునది భాగస్వామ్య పద్ధతుల ద్వారా రైతుల మరియు ఇతరుల యొక్క సామర్ధ్యాలను పెంపొందించి, మారుతున్న అవసరాలు మరియు పరిస్థితులకనుగుణంగా వ్యవసాయ వృద్ధిని సాధించుట లీసా లక్ష్యం. సాంప్రదాయ మరియు శాస్త్రీయ విజ్ఞాన పద్ధతులను జోడించి విధాన పరమైన నిర్ణయాలను ప్రభావితం చేసి తదుపరి అభివృద్ధికి సరియైన బాటను పరచడం ప్రధాన ఉద్దేశం. లీసా అనునది ఒక భావన, ఒక విధానము మరియు రాజకీయ సందేశము.

## ఎయమ్ఇ ఫౌండేషన్

www.amefound.org

ఎయమ్ఇ ఫౌండేషన్ దక్కన్ పీఠ భూమిలోని చిన్న, సన్నకారు రైతులతో కలిసి ప్రత్యామ్నాయ సాగు పద్ధతులను రూపొందించి, విజ్ఞానాన్ని పెంపొందించి, శిక్షణను అందించి, వివిధ అభివృద్ధి సంస్థలను అనుసంధానించి, అనుభవాలను పంచుకుంటుంది.

**ధర్మకర్తలు**

**అధ్యక్షులు:** డా. ఆర్. ద్వారకీనాథ్

**కోశాధికారి:** శ్రీ ఎస్.ఎల్. శ్రీనివాస్

**సభ్యులు:** డా. ఎం. మహదేవప్ప, డా. వి. వీరభద్రయ్య, డా. ఎన్. కె. సాంఘి, డా. ఎన్. జి. హెగ్డే, డా. టి. ఎం. త్యాగరాజన్, డా. విఠల్ రాజన్

## ఇండియా డెవలప్‌మెంట్ గేట్‌వే

www.indg.in

ఇండియా డెవలప్‌మెంట్ గేట్‌వే (ఐఎన్‌డిజి) అనునది జాతీయ స్థాయి ఇనిషియేటివ్. ఇది జవాబుదారితనం మరియు నమ్మకంతో కూడిన సమాచారము, ఉత్పత్తుల మరియు సేవలను అందించుట ద్వారా గ్రామీణుల యొక్క సాధికారతను కోరుచున్నది. దీనిని బహుభాషా పోర్టల్‌గా అభివృద్ధి పరచారు. www.indg.in. ఐఎన్‌డిజి ని భారత ప్రభుత్వ సాంకేతిక సమాచార విభాగం వారి మద్దతుతో సి–డాక్, హైదరాబాద్ వారు అమలు పరుచుచున్నారు.

## మిసెరియార్ MISEREOR

www.misereor.org

మిసెరియార్, అభివృద్ధి సహకారానికై ౧౯౫౮ లో స్థాపించబడిన జర్మన్ కాథోలిక్ బిషప్పుల సంస్థ. ఈ సంస్థ ౫౦ ఏళ్ళకు పైగా ఆఫ్రికా, ఆసియా మరియు లాటిన్ అమెరికా దేశాలలో దారిద్ర్య నిర్మూలనకు కృషి చేస్తూఉన్నది. జాతి, మత, లింగ భేదాలతో నిమిత్తం లేకుండా, అవసరంలో ఉన్న ఏ మనిషికైనా మిసెరియార్ సంస్థ తోడ్పాటు లభిస్తుంది.

పేద ప్రజలు, ప్రతికూల పరిస్థితులలోఉన్నవారు స్వయంగా చేపట్టే ప్రయత్నాలకు మిసెరియార్ సహాయపడుతుంది. మిసెరియార్ స్థానిక సంస్థలతో: చర్చికి సంబంధించిన సంస్థలతో, ప్రభుత్వేతర సంస్థలతో, సామాజిక ఉద్యమాలతో మరియు పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేస్తుంది. లబ్ధిదారులతో కలిసి ఈ భాగస్వామ్య సంస్థలు స్థానిక అభివృద్ధి విధానాల రూపకల్పనకు, ప్రాజెక్టుల అమలుకు తోడ్పడతాయి. ఈ విధంగా మిసెరియార్ సంస్థ, తన భాగస్వామ్య సంస్థలతో కలిసి నిరంతరం మారుతున్న సవాళ్ళకు ప్రతిస్పందిస్తుంది.

ప్రియ పాఠకులారా,

లీసా ఇండియా తెలుగు కూర్పును ఒక తొలి ప్రయత్నంగా ౨౦౦౦ లో మేము విడుదల చేయడం మీలో చాలామందికి తెలిసిన విషయమే. దీనికి పాఠకుల నుండి విశేషమైన స్పందన లభించినందున మేము ఈ ప్రయత్నాన్ని కొనసాగిస్తున్నాము. ఈ పత్రిక ప్రచురణలో సిడాక్, హైదరాబాద్ వారు అందించిన తోడ్పాటుకు మా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాము.

మిసెరియార్ (MISEREOR) అన్న జర్మనీ దేశానికి చెందిన ఫండింగ్ సంస్థ ఈ ప్రయత్నానికి, ౨౦౦౧ – ౦౩ కు గాను ఆర్థిక సహకారాన్ని అందించడానికి ముందుకువచ్చింది. ఈ తోడ్పాటుతో మేము మరింతమంది పాఠకులకు, మరిన్ని స్థానిక సంస్థలకు చేరువకాగలమని ఆశిస్తున్నాము. ప్రకృతి సేద్యంలో ఆసక్తి ఉన్న వ్యక్తులకు, సంస్థలకు చేరువ కావడంలో మీరు మాకు సహాయపడగలరు. దయచేసి ఈ పత్రికకు జత చేసిన ఫారాన్ని నింపి మాకు పంపించండి.

లీసా ఇండియా పత్రికను మేము మరి నాలుగు భాషలలో – హిందీ, తమిళ్, కన్నడ మరియు ఒరియా భాషలలో కూడా ప్రచురిస్తున్నాము. మీకు ఆసక్తి ఉన్న యెడల వాటిని మీరు ఇంటర్నెట్ లో www.leisaindia.org నందు చూడవచ్చు.

ముఖ్యంగా మేము ఈ పత్రికపై మీ స్పందన కోసం ఎదురుచూస్తున్నాము. మీ అభిప్రాయాలను, భావాలను మాకు పోస్టు ద్వారా కానీ, ఈ – మెయిల్ (leisaindia@yahoo.co.in) ద్వారా కానీ లేదా వెబ్ (www.leisaindia.org) ద్వారా కానీ తెలియచేయగలరు.

ఎడిటర్లు



## వ్యవసాయంలో స్త్రీ, పురుష ప్రాతినిధ్యం–మహిళలకు ప్రాధాన్యం 4

గ్రామీణ మహిళలు, విత్తనాలపై కీలకమైన అదుపు సాధించి, సాంప్రదాయక రకాలను జీవవైవిధ్యాన్ని పునరుద్ధరించగలిగారు. డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ చేపట్టిన 'ప్రత్యామ్నాయ ప్రజా పంపిణీ వ్యవస్థ' ( పి. డి. ఎస్. ), 'ఆహార స్వయం ప్రతిపత్తి సంస్థ' (ఫుడ్ సావెరినిటీ ట్రస్ట్) వంటి కార్యక్రమాలు, ఆహారం, పోషక విలువల లభ్యతను ఎంతగానో పెంచడమే కాకుండా, మహిళలలో నాయకత్వ లక్షణాలను పెంపొందించి, మహిళా సాధికారతను సాధించగలిగాయి.

■పి. వి. సతీష్



## జీవితానికి విలువను జోడించడం 8

నీలగిరి బయోస్ఫియర్ రిజర్వు ప్రాంతంలోని దేశీయ తెగలు సరైన సాగు పద్ధతులు, విలువ వృద్ధి ద్వారా వారి జీవనోపాధులను మెరుగుపరచుకున్నారు. వీరంతా కలిసికట్టుగా ఉండడం వలన కలిగే లాభాలను పొందుతున్నారు. ఇలా ఒక సమూహంలా ఏర్పడడం వలన వారి జీవితాలకు, జీవనోపాధులకు విలువను జోడించే విషయంలో వారి సామర్థ్యాలను పెంచుకున్నారు.

■రాబర్ట్ లియో మరియు మాథ్యూ జాన్



## ఈ మహిళలకు డబ్బులు వేప చెట్లకి కాస్తాయి 11

దక్షిణ భారత రాష్ట్రమైన కర్ణాటకకు చెందిన రాయచూర్ జిల్లాలోని ముద్దనగుడ్డి గ్రామం మహిళలు ఒకప్పుడు కరువుతో, పేదరికంతో బాధపడేవారు. వారి దురదృష్టాన్ని వారే నిందించుకుంటూ పక్క రాష్ట్రాలకి పనులకోసం వలసవెళ్లేవారు. ఇప్పుడు వారు వందల, వేల రూపాయల విలువగల వ్యాపారం చేస్తూ స్వయంఉపాధి పొందుతున్నారు. ఈ మహిళలు విరివిగా దొరికే వేపగింజలను సేకరించి వేపచెక్కను తయారు చేసి అమ్ముతారు. వీరు ఎంతటి విజయం సాధించారంటే, వారు ఒక యు.ఎన్.డి.పి. జాతీయ అవార్డును కూడా పొందారు.

■పి. ఎ. చాయ

## భారతదేశంలో రొయ్యల పెంపకందారులు: చిన్నతరహా రైతుల సాధికారత 14

చిన్న, చిన్న, స్థానిక పరిస్థితులకనుపైన నిర్వహణ పద్ధతులను పాటించడం ద్వారా రొయ్యల చెరువుల్లో వ్యాధులు సోకే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించడం జరిగింది. సమిష్టిగా పనిచేయడం ద్వారా రొయ్యల పెంపకాన్ని సుస్థిరపరచుకొని, చిన్నకారు రైతులు బహుళ ప్రయోజనాలను పొందారు. ఈ రంగంలోని పలు వ్యక్తులు క్రియాశీలకంగా పాల్గొని ఇతోధికంగా కృషి చెయ్యడమే ఈ రొయ్యల చెరువుల సుస్థిరతకు మూల కారణం.

■ఎస్.ఆర్. ఉమేష్, ఎ.బి. చంద్ర మోహన్, జి.రవి బాబు, పి.ఎ.పదియార్, ఎం.జె. ఫిలిప్స్, సి.వి.మోహన్, బి. విష్ణు భట్



## బిహన మా - `విత్తన తల్లులు' 18

ఒరిస్సా `విత్తన తల్లులు' చిరుధాన్యాల ఆధారిత వ్యవసాయ వ్యవస్థను పునరుద్ధరించడంలో కీలక పాత్ర వహించారు. స్థానికంగా లభ్యమయ్యే విత్తనాల గురించి అపారమైన జ్ఞానం కలిగి ఉండడం వలన వీరు స్థానిక, సాంప్రదాయ విత్తన రకాలను గుర్తించి, పరిరక్షించి, వ్యాప్తి చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారు.

■బిశ్వమోహన్ మొహంతీ

▬ పి. వి. సతీష్

# వ్యవసాయంలో స్త్రీ, పురుష ప్రాతినిధ్యం– మహిళలకు ప్రాధాన్యం

గ్రామీణ మహిళలు, విత్తనాలపై కీలకమైన అదుపు సాధించి, సాంప్రదాయక రకాలను జీవవైవిధ్యాన్ని పునరుద్ధరించగలిగారు. డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ చేపట్టిన 'ప్రత్యామ్నాయ ప్రజా పంపిణీ వ్యవస్థ' (పి. డి. ఎస్.), 'ఆహార స్వయం ప్రతిపత్తి సంస్థ' (ఫుడ్ సావెరినిటీ ట్రస్ట్) వంటి కార్యక్రమాలు, ఆహారం, పోషక విలువల లభ్యతను ఎంతగానో పెంచడమే కాకుండా, మహిళలలో నాయకత్వ లక్షణాలను పెంపొందించి, మహిళా సాధికారతను సాధించగలిగాయి.



▌వ్యవసాయంలో జీవవైవిధ్యాన్ని పోషించడం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మెదక్ జిల్లాలో, అల్పాదాయ వర్గానికిచెందిన దళిత మహిళా రైతులతో రెండు దశాబ్దాలకుపైగా కలసి పనిచేస్తుండడం ద్వారా, మహిళలు అనుసరించే ఉత్తేజకరమైన వ్యవసాయ పద్ధతుల గురించి తెలుసుకునే అవకాశాన్ని డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ పొందగలిగింది. ఆధునిక శాస్త్రీయ వ్యవసాయ విధానాలంటూ, రకరకాల వాదనలుచేసే వ్యవసాయ ఆర్థికవేత్తల, వ్యవసాయ శాస్త్రవేత్తల తలలు బొప్పికట్టేలాచేసే, ఆ ఉత్తేజకరమైన వ్యవసాయ పద్ధతులలో కొన్నింటిని ఈ అధ్యయనపత్రం వివరిస్తుంది. భూమిలో పుట్టి, భూమిలో పెరిగే ఆ ఆహార, వ్యవసాయ విశిష్ట సంవిధానాన్ని ఈ పత్రం ద్వారా తెలుసుకోవచ్చు.

వ్యవసాయ రంగాన్ని స్త్రీ పురుష ప్రాతిపదికపై చూడడంద్వారా, పురుషుల సమస్యలను స్త్రీల నెత్తికి ఎత్తుతున్నామా లేక వ్యవసాయరంగంలో, ముఖ్యంగా పర్యావరణపరంగా సవాళ్ళను ఎదుర్కొంటున్న ప్రాంతాలలోని చిన్న, సన్నకారు మహిళా రైతులకు వారికంటూ ఒక ప్రత్యేక స్థానం కల్పించి, దానిని పటిష్ఠపరిచే ప్రయత్నం చేస్తున్నామా అనే సందేహాన్ని, ఇక్కడ ప్రస్తావిస్తున్న సమస్యలు మనకు కలిగించవచ్చు. ఈ అనుమానాన్ని మనం ఎంతో కాలంగా వెలిబుచ్చుతూనే వున్నాము. అయితే, 5000 మంది దళిత మహిళా రైతులతో దశాబ్దాల తరబడి మేము కలసి పనిచేస్తున్నందువల్ల, ఈ విషయంలో వారి వివిధ రకాల ఆలోచనలను ప్రతిబింబించగలిగిన స్థితిలో మేమున్నాము.

మహిళలదృష్టిలో వ్యవసాయం, మనుషులకంటె భిన్నమైనది కాదు. వ్యవసాయానికి సంబంధించిన అన్ని ప్రక్రియలను వారు మానవీకరించుకున్న తీరు ఈ విషయాన్ని వెల్లడిస్తుంది. డి. డి. ఎస్. మహిళా రైతులు ఉపయోగించే పదజాలంతో నేను దీనిని వివరిస్తాను.

- ముందుగా మనంనేలతో మొదలుపెడదాం. నేల వారికి ఒక తల్లి. "భూతల్లి "అని తప్ప వారు మరొక రకంగా నేలను సంబోధించరు. నేల అంటే వారిదృష్టిలో ఏదో ఆస్తినో, లేక పంటలు పండించే యంత్రమో కాదు. తమకు జీవనాన్ని ఇచ్చే మాతృమూర్తి ఆమె.

- ఇక ఇక్కడినుంచి, పంట పండే అన్ని దశలను, గర్భస్థ పిండం వివిధ దశలలో పెరుగుతూ వచ్చి ఒక శిశువుగా ఎలా జన్మిస్తుందో, అదేవిధంగా వారు పోల్చుకుంటారు.
  - పంట ఎన్ను, కంకి లేదా కాయ దశకు రాగానే, "భూతల్లి పొట్టతోని వుంది " అని వారు అంటారు [అంటే భూమి గర్భవతి అయిందని వారు సంబరపడతారు]
  - కంకిలో, ఎన్నులో, లేదా కాయలలో విత్తనాలు ఏర్పడడం మొదలైతే, వారు దానిని "పాలు తాగుతుంది " అంటారు. [అంటే, భూమితల్లి ఆ పంటకు పాలు ఇస్తున్నట్టు వారు భావిస్తారు]
  - విత్తనాలు గట్టిపడి, పంటకోతదశకు వస్తే, " పొట్టకొచ్చింది " అని అంటారు [అంటే, కానుపుకావడానికి సిద్ధంగా వున్నదని అర్థం]

ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు. అయితే, ఇవి అన్నీ చెప్పేది ఒకటే. మహిళా రైతులు మొత్తం పంటపండే ప్రక్రియనంతటిని ఒక జీవన చక్రంలా చూస్తున్నారని. ఇలా పుట్టుక, పెరుగుదల, ఎదుగుదల, పునరుత్పత్తి వంటివాటితో ఆహారోత్పత్తి అనేది, పోషణతో కూడిన ఒక చక్రభ్రమణం వంటిది. వ్యవసాయాన్ని జీవిత చక్రంలా చూసే ఈ రకమైన భావనకు, హరితవిప్లవంలో వ్యవసాయాన్ని చూసే తీరుకు జున్నుకు, సున్నానికి వున్నంత తేడా వుంది. మహిళలు మనకు

అందిస్తున్న దృక్పథం ఇది.

డక్కన్ డెవలప్మెంట్ సొసైటీకి చెందిన మహిళా సంఘాల సభ్యులు, తమ కార్యక్రమాలద్వారా, వ్యవసాయంపై తాము పూర్తి అదుపు కలిగి వుండే విధంగా; తమకు, తమ పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం ఎలాంటి ఆటంకంలేకుండా లభించేవిధంగా చేసుకోగలిగారు. ఇంతేకాదు, ఆహార పదార్థాలపైన, విత్తనాలపైన సామాజిక సార్వభౌమత్వాన్ని సాధించగలిగారు. ఇక, డి.డి.ఎస్. సంఘాలు ఇన్నేళ్ళుగా అనుసరిస్తూ వచ్చిన మార్గాన్ని గురించి వివరించే ప్రయత్నం చేస్తాను.

## అందుబాటును అధికంచేయడం

డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ ఏర్పాటైన తొలినాళ్ళనుంచి కూడా, తన సభ్యులకు ఆహారం అందుబాటులో వుండే విషయంపై కృషిచేస్తూనే వున్నది. ప్రారంభ సంవత్సరాలలో, సభ్యులకు వడ్డీ లేని వినియోగ రుణాలను మంజూరుచేస్తే, వారు ప్రభుత్వ చౌక ధరల దుకాణాలనుంచి ఇబ్బందిలేకుండా ధాన్యం కొనుగోలు చేసుకునేవారు. (ఎందుకంటే, అప్పటివరకు చాలామంది, తమ వంతు వచ్చేసరికి చేతిలో డబ్బులేక రేషన్ దుకాణం నుంచి సరుకులు కొనుక్కోగలిగేవారుకాదు. వారు తమ వాటా సరుకులను కోల్పోవలసి వచ్చేది). అదేవిధంగా, పంటలు కోసి ధాన్యం మార్కెట్టుకి వచ్చి సరుకులు చౌకగా లభించే సమయాలలో ఇంటికి కావలసిన సరుకులు కొనిపెట్టుకోవడానికి కూడా ఈ అప్పు వారికి ఉపయోగపడేది.

అయితే, వారు ఆహారంపై స్వయంప్రతిపత్తి సాధించడానికి ఇది ఉత్తమమైన వ్యూహం కాదని డి.డి.ఎస్ త్వరలోనే గుర్తించింది. అందువల్ల, రెండవదశలో మేము, వారు తమ బీడుభూములను వ్యవసాయయోగ్యంగా చేసుకోవడంలో సహాయపడడం ప్రారంభించాం. వారికి భూములైతే వుండేవికాని, సారవంతంకాని ఆ భూములను అభివృద్ధి పరచుకోవడానికి డబ్బులేక వారు వాటిని బీడుపెట్టేవారు. పది పన్నెండేళ్ళలో, డి.డి.ఎస్. చేపట్టిన ఏపర్యావరణ ఉపాధి' కార్యక్రమం, సభ్యులకు చెందిన 5000 ఎకరాల బీడు భూములను వ్యవసాయ యోగ్యంగా చేయడానికి తోడ్పడడమే కాకుండా, పది లక్షల పనిదినాల ఉపాధి కల్పనకు కూడా దోహదంచేసింది. అన్నిటికంటె ముఖ్యంగా, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కుటుంబ ఆహార లభ్యతను 400% పైగా పెంచగలిగింది.

ఈ కార్యక్రమం కింద బాగుచేసిన భూములు ఎటువంటివంటే, వాటిని సాగుచేయడం దాదాపుగా మానివేశారు; సాగుచేసిన పొలాలలో, ఎకరాకు ఏడాదికి 50 కిలోలకంటె తక్కువే పంట వచ్చేది. పర్యావరణ ఉపాధిలో భాగంగా, మహిళా రైతులు తమ పొలాలలో కట్టలు కట్టారు, బండరాళ్ళు ఏరివేశారు, కొన్ని పొలాలకు పై మట్టినికూడా తోలారు. వీటన్నిటి ఫలితంగా, పొలాలు సారాన్ని పుంజుకుని, ఎకరాకు 200–300 కిలోల వివిధ రకాల ధాన్యంపండేది. ఈ మహిళలు, తమ పొలాలలో గడ్డినిఇచ్చే ధాన్యపు పంటలను, కాయ ధాన్యాల పంటలను, నూనెగింజల పంటలను కలగలిపి ఒకే విడతగా పండించే పాత పద్ధతులను తిరిగి అనుసరించడంతో, కేవలం తిండిగింజలే కాకుండా, అధిక పోషకాహార విలువలుకలిగిన కాయధాన్యాలు, నూనె గింజలు కూడా కుటుంబానికి అందుబాటులోకి వచ్చాయి. ఎక్కువ ఆహారం, ఎక్కువ పోషక విలువలు వంటింటికి చేరసాగాయి. ఈ విధంగా 2,000–3,000 మంది మహిళలు తమను, తమ కుటుంబాలను పోషించుకోవడంతోపాటు, ఆహారం, పోషక విలువల లభ్యతను నాలుగు నుంచి ఐదురెట్లు పెంచుకోగలిగారు.

ఈ రెండు కార్యక్రమాలకు సంబంధించిన మరో కీలకమైన పరిణామం ఏమిటంటే, మహిళా రైతులు తమ పొలాలలో తమ సాంప్రదాయిక



▮ మహిళలు నిర్వహించే సామాజిక జన్యు బ్యాంకులు

తృణధాన్యాలను పండిస్తుండడం. అందువల్ల, ఇప్పుడు వారి కుటుంబాలకు అందుతున్న ధాన్యం, ఎంతో తక్కువ పోషక విలువలు కలిగిన వరి కాదు. ఇప్పుడు వారు జొన్న, సజ్జ, కొర్ర, వరిగె, ఆరికె, ఊదలు వంటి తృణధాన్యాలను పండిస్తున్నారు, తింటున్నారు.

## ఆహార స్వయం ప్రతిపత్తి...సామాజిక నియంత్రణ

డి.డి.ఎస్. చేపట్టిన మూడవ, అత్యంత కీలకమైన కార్యక్రమం 'సామాజిక ధాన్యనిధి ద్వారా ప్రత్యామ్నాయ ప్రజా పంపిణీ వ్యవస్థ'. ఈ కార్యక్రమం 1994 లో మొదలైంది. స్థానికంగా పండే మిక్కిలి పోషకాహార విలువలు కలిగిన జొన్నలతో నిర్వహించే ఈ ప్రత్యామ్నాయ పి.డి.ఎస్. కార్యక్రమం ప్రధాన లక్ష్యం, స్థానిక ఉత్పత్తి, స్థానికంగా నిల్వ, స్థానిక పంపిణీని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమం కింద మొదటి దశగా, చుట్టుపట్టు 30 గ్రామాలలోని చిన్న రైతులకు సకాలంలో దున్ని, పొలంలో సేంద్రియ ఎరువులు వేసి, సమయానికి తగిన వ్యవసాయపు పనులు చేపట్టి, తమ పొలాలను బాగుచేసుకోవడం కోసం ఆర్థిక సహాయం అందించారు.

ఈ కార్యక్రమం కోసం అందించిన ఆర్థిక సహాయాన్ని ధాన్యం రూపంలో తిరిగి ఇవ్వాలనేది ఒప్పందం. ఈ ధాన్యాన్ని వారి గ్రామంలోనే నిల్వచేసి, గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు తక్కువధరకు విక్రయిస్తారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన నిర్ణయాలన్నిటిని సమాజమే తీసుకున్నది. ప్రతి గ్రామంలో , దళిత మహిళలతో ఒక సంఘాన్ని ఎన్నుకుంటారు. ఈ సంఘమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ విధంగా, తమ గ్రామాలలో ఆహార నాయకత్వాన్ని మహిళలు కైవసం చేసుకున్నారు. ఇది వారికొక అసాధారణ విజయం.

1994 లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన మొదటి దశలో, 32 గ్రామాలలోని, దాదాపు 1600 కుటుంబాలకు అమలుచేయడం జరిగింది. ఈ కార్యక్రమం డి.డి.ఎస్. కు ఒక చక్కని అనుభవాన్ని అందించింది.

ఈ ప్రత్యామ్నాయ ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా, మహిళలు 2600 ఎకరాల బీడు భూములను సాగుభూములుగా మార్చుకోగలిగారు.

ప్రాజెక్టును ప్రారంభించిన మొట్టమొదటి సంవత్సరంలోనే, తమ గ్రామాలలో అదనంగా, 800,000 కిలోల జొన్నలను వారు ఉత్పత్తిచేయడం ఒక విశేషం. అంటే వారు దాదాపు 30 గ్రామాలలో మూడు మిలియన్ల మందికి అదనంగా ఆహారాన్ని ఉత్పత్తిచేయగాలిగారు. ఇంకోలా చెప్పాలంటే ఒక్కో భాగస్వామ్య కుటుంబం 1000 అదనపు భోజనాలు సమకూర్చుకుంది.

ఎక్కువ సారవంతమైన భూములలో చేపట్టే హరిత విప్లవం తరహా వ్యవసాయ విధానమే ఈ దేశంలో ఆహారభద్రతను చేకూర్చగలదనే వాదం కేవలం ఒక మిథ్యావాదం మాత్రమే అని వారు ఈ కార్యక్రమంద్వారా నిరూపించగలిగారు.

ఈ కార్యక్రమాన్ని అమలు జరిపిన ప్రతి గ్రామంలో, ఈ కార్యక్రమం భారీ స్థాయిలో అదనపు ఉపాధిని కల్పించగలిగింది. ఎకరానికి 75 పనిరోజులు, ఒక్కొక్క గ్రామానికి దాదాపుగా, 8000 పనిదినాల అదనపు ఉపాధి సృష్టించబడింది.

ఇంత పెద్ద ఎత్తున సుస్థిరమైన ఉద్యోగాలు కల్పించడం కూడా పేద ప్రజల యొక్క కొనుగోలు శక్తిని ప్రభావితం చేసింది. మామూలు ప్రజాపంపిణీ వ్యవస్థలో సర్వసాధారణంగా ఎదురయ్యే సమస్య ఏమిటంటే, రేషను దుకాణాల్లో సరిపడా సరుకు ఉన్నప్పటికీ, ప్రజలకు కొనుగోలు చేసే శక్తి లేక ఆ సరుకు కొనడం జరగదు. ఈ చిరకాల సమస్యకు డి.డి.ఎస్.వారి ప్రత్యామ్నాయ ప్రజా పంపిణీ వ్యవస్థ ఒక పరిష్కారం కనుగొంది.

ముప్పై గ్రామాలలో కొత్తగా సాగులోకివచ్చిన భూముల్లో పండిన పశుగ్రాసం ఏటా 6,000 పశువులకు ఆధారమైంది. పశువులకు గత ఐదేళ్ళలో డి.డి.ఎస్. ఈ కార్యక్రమాన్ని 8 జిల్లాలలోని 134



▮ భూమిని లీజుకి తీసుకోవడం ద్వారా ఎక్కువ ఆహారాన్ని పొందడం

గ్రామాలల్లో 7000 ఎకరాలకు పైగా విస్తరించింది. ఈ కార్యక్రమం వలన మహిళలకు, పిల్లలకు ముఖ్యంగా సమాజంలోని అట్టడుగు వర్గాలవారికి ఆహారం, పోషణ అందుబాటు నిలకడగా ఉండడం జరిగింది.

## సామాజిక జన్యు నిధి (కమ్యూనిటీ జీన్ ఫండ్)

తదుపరి డి.డి.ఎస్. సంఘాలు చేపట్టిన మరో ముఖ్యమైన పని సామాజిక జన్యు నిధి (కమ్యూనిటీ జీన్ ఫండ్) కార్యక్రమం. డి.డి.ఎస్. సంఘాలలోని మహిళలందరికీ విత్తనాల మీద ఆధిపత్యం చేకూర్చాలన్నది ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమం మహిళలకు, ప్రత్యేకించి దళిత మహిళలకు విత్తనాలపై కీలకమైన పట్టును తిరిగి సాధించి పెట్టింది. మహిళావ్యవసాయానికి నిదర్శనంగా ఈ ప్రయత్నంలో వ్యవసాయ జీవవైవిధ్యానికీ, సాంప్రదాయక రకాల పునరుద్ధరణకీ పెద్దపీట వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న 900 మంది మహిళలు ఒక అయిదేళ్ళ కాలంలో 85 రకాల సాంప్రదాయక విత్తనాలను సేకరించి 50 గ్రామాలలో సాంప్రదాయక విత్తన నిధులను ఏర్పాటు చేశారు.

పదేళ్ళ తరవాత వీళ్ళ సామాజంలో లింగ, వర్ణ సంబంధాలు పూర్తిగా మారిపోయాయి. ఇప్పుడు ప్రతి డి.డి.ఎస్. మహిళ ఇంటిలో 10–15 వరకూ విత్తనాలు ఉంటాయి. ఒకప్పుడైతే వారి వద్ద తిండి గింజలు లేని సమయంలో ఆ ఉన్న విత్తనాలనే తినవలసిన పరిస్థితి ఉండేది. అయితే ఇప్పుడు ఆహారభద్రత కలిగిఉన్నందున ఈ మహిళలు విత్తనాలభద్రత దిశలో కృషి చేస్తున్నారు. ప్రతి మహిళా విత్తనాలభద్రత సాధించినందున ప్రస్తుతం 55 గ్రామాలలో పదేళ్ళపాటునుండీ ఉన్న కమ్యూనిటీ జీన్ బ్యాంకులు ఉన్నాయి. వీటిని గ్రామ సంఘాలు నియమించిన ఒకరిద్దరు మహిళలు (సీడ్ కీపర్స్) నిర్వహిస్తున్నారు. ఒక్కో కమ్యూనిటీ జీన్ బ్యాంకు 50 నుండి 80 రకాల విత్తనాలవరకూ భద్రపరుస్తుంది. ఈ బ్యాంకుల నుండి ఎవరైనా విత్తనాలను అరువు తీసుకుని మళ్ళీ విత్తనాల రూపంలోనే తిరిగి ఇవ్వవలసి ఉంటుంది. అగ్రకులాలవారు, పురుషులు విత్తనాలకోసం ఈ బ్యాంకుకు వస్తారు. ఈ విధంగా లింగ, వర్ణ ఆధారిత సంబంధాలు పూర్తిగా తారుమారయ్యాయి. ఇరవై ఏళ్లకు పూర్వం ఈ దళిత మహిళలే అగ్రకులాల పురుషులను విత్తనాలకోసం ప్రాధేయపడేవారు. విత్తనాలు తీసుకునేస్థాయి నుండి విత్తనాలు ఇచ్చేవారిగా ఎదగడం ద్వారా, నిజానికి ఈ దళిత మహిళలు వ్యవసాయంలో లింగపరంగా ఒక విప్లవానికి నాంది పలికారు.

## పిల్లల సంరక్షణ, పోషణ

ఇంటిలోని మహిళల, పిల్లల పోషణ స్థాయి నిలకడగా పెరగడంతో బాటు డి.డి.ఎస్.లోని ప్రజలు సంస్థ తరఫున కూడా పోషణ విషయంలో కొన్ని ప్రయత్నాలు చేపట్టారు. డి.డి.ఎస్. సంఘాలు 1988 సంవత్సరం నుండీ వారి సొంత బాల్వాడీలను, వారి పిల్లలకు పగటిపూట సంరక్షణ కలిపించే కేంద్రాలను నడుపుతూ ఉన్నారు. 1996 సంవత్సరంలో వారి పిల్లల ఆహారాన్ని ఎక్కువగా చిరుధాన్యాలు ఉండేలా మార్చారు. ఇందు వలన డి.డి.ఎస్. గ్రామాలలోని పేద కుటుంబాల పిల్లలకు క్రమంతప్పకుండా మంచి ఆహారం అందించడం కుదిరింది. బయటి పిల్లలతో పోలిస్తే బాల్వాడీలోని పిల్లల పోషక స్థాయి 30% నుండి 50 % వరకూ అధికంగా ఉన్నట్లు డి.డి.ఎస్. బాల్వాడీలోని పిల్లలపై జరిపిన పలు అధ్యయనాలలో వెల్లడైనది.

హంగర్ మ్యాపింగ్ (ఆకలితో ఉన్నవారిని కనుగొనడం) మరియు సామూహిక వంటిళ్ళు

వారు సాధించిన విజాలన్నీ అధిగమించడానికన్నట్లుగా, 2006 లో ఈ మహిళలు ఒక హంగర్ మ్యాపు (ఆకలి పటం)తో వారి

సమాజంలో ఉన్న అనాథలనూ, ఏ పనీ చేయలేనివారినీ గుర్తించారు. వీరు 2007 లో తమ సొంత ధాన్యం, శ్రమ చందాలుగా ఈ అనాథలకు సామూహిక వంట ఇళ్ళను మొదలుపెట్టారు. వాస్తవానికి రోజుకు వందరూపాయల కన్నా తక్కువ ఆర్జించే వీరు ఈ పని చేపట్టడం ఏ విధంగా చూసినా అభినందనీయమే.

మహిళలకు వారి ఆహారం మీద, వ్యవసాయ వ్యవస్థల మీద తిరిగి పట్టును సాధించి పెట్టే ఈ జోక్యాలన్నీ వీరి కుటుంబాలకు ఆరోగ్యపరంగా, పోషణపరంగా ప్రయోజనాలను కలుగాచేశాయన్నది నిర్వివాదాంశం.

2006 లో డి.డి.ఎస్. మరొక అడుగు ముందుకువేసి తొమ్మిదిమంది గ్రామీణ దళిత మహిళలుగల ఫుడ్ సావెరినిటీ ట్రస్ట్ (ఆహార స్వయం ప్రతిపత్తి సంస్థ) స్థాపించింది. వారి సమాజంలో వ్యవసాయ, ఆహార ఆధిపత్య చొరవలకై కృషి చేసేందుకుగాను ఈ ట్రస్టుకు సొంత కార్పస్ ఫండ్ కూడా ఉంది. సామాజిక స్థాయిలో ఆహారోత్పత్తిమీద, ఆహారాన్ని నిలువచేసుకోవడం మీద, ఆహారాన్ని పంపిణీ చేయడం మీదా పూర్తి ఆధిపత్యం సాధించడానికి తోడ్పడడంద్వారా పేద ప్రజలు తిరిగి తలెత్తుకునేలా చేయడం డి.డి. ఎస్.వారి ఫుడ్ సావెరినిటీ ట్రస్ట్ యొక్క ప్రధాన లక్ష్యం.

చివరగా తేలినదేమిటంటే వ్యవసాయానికీ, ఆహారానికీ, పోషణకూ సంబంధించిన చొరవలను మహిళలకు అనుగుణంగా మలచడం ద్వారా డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ, వారి మౌలిక అవసరాలైన ఆహారం, పోషణ, ఆరోగ్యాలకే కాకుండా వ్యూహాత్మకమైన నాయకత్వ, రాజకీయ అవసరాలకు, భావప్రకటన అవకాశానికి, సంఘంలో గుర్తింపుకు కూడా పాటుపడింది. ఈ రోజు వీరిలో చాలామందిని ప్రపంచమంతా చుట్టి వచ్చి (కెనడా వరకూ కూడా) ఆహారం గురించీ, వ్యవసాయం గురించీ వారి భావాలను ప్రకటించగల ఒక అనన్య సామాన్యమైన దళిత మహిళా బృందంగా ఎదగడం చూస్తున్నాం. ఈ విధంగా వ్యవసాయంలో మహిళల భావాలను గుర్తించి, అమలుపరచడం ద్వారా డి.డి.ఎస్. మహిళల యొక్క, వ్యవసాయం యొక్క గతిని సంపూర్ణంగా మార్చివేసింది.

(దక్షిణ ఆసియా వ్యవసాయంలో మహిళలు అన్న అంశంపై ఆగా ఖాన్ ఫౌండేషన్ నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫుడ్ పాలిసీ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ వర్క్ షాపులో సమర్పించిన వ్యాసం నుండి గ్రహించినది)

**P V Satheesh**
Director, Deccan Development Society,
#101, Kishan Residency, Road No 5,
Begumpet, Hyderabad-500 016,
Andhra Pradesh, India

E-mail : satheeshperiyapatna@gmail.com;
ddshyderabad@gmail.com

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 11, సంచిక 3
సెప్టెంబర్, 2009

# Issues and Themes of LEISA India Published in English

V.1, No. 1, 1999 - Markets for LEISA and Organic products
V.1, No. 2, 1999 - Stakeholders in Research
V.1, No. 3, 1999 - Restoring biodiversity

V.2, No. 1, 2000 - Desertification
V.2, No. 2, 2000 - Farmer innovations
V.2, No. 3, 2000 - Farming in the forest
V.2, No. 4, 2000 - Monocultures towards sustainability

V.3, No. 1, 2001 - Coping with disaster
V.3, No. 2, 2001 - Go global stay local
V.3, No. 3, 2001 - Lessons in scaling up
V.3, No. 4, 2001 - Biotechnology

V.4, No. 1, 2002 – Managing Livestock
V.4, No. 2, 2002 - Rural Communication
V.4, No. 3, 2002 - Recreating living soil
V.4, No. 4, 2002 - Women in agriculture

V.5, No. 1, 2003 - Farmers Field School
V.5, No. 2, 2003 - Ways of water harvesting
V.5, No. 3, 2003 - Access to resources
V.5, No. 4, 2003 - Reversing Degradation

V.6, No. 1, 2004 - Valuing crop diversity
V.6, No. 2, 2004 - New generation of farmers
V.6, No. 3, 2004 - Post harvest Management
V.6, No. 4, 2004 - Farming with nature
V.7, No. 1, 2005 - On Farm Energy
V.7, No. 2, 2005 - More than Money
V.7, No. 3, 2005 - Contribution of Small Animals
V.7, No. 4, 2005 - Towards Policy Change

V.8, No. 1, 2006 - Documentation for Change
V.8, No. 2, 2006 - Changing Farming Practices
V.8, No. 3, 2006 - Knowledge Building Processes
V.8, No. 4, 2006 - Nurturing Ecological Processes

V.9, No. 1, 2007 - Farmers Coming together
V.9, No. 2, 2007 - Securing Seed Supply
V.9, No. 3, 2007 - Healthy Produce, People and Environment
V.9, No. 4, 2007 - Ecological Pest Management

V.10, No. 1, 2008 - Towards Fairer Trade
V.10. No. 2, 2008 - Living soils
V.10, No. 3, 2008 - Farming and Social Inclusion
V.10, No. 4, 2008 - Dealing with Climate Change

V.11, No. 1, 2009 – Farming Diversity
V.11, No. 2, 2009 – Farmers as Entrepreneurs
V.11, No. 3, 2009 – Women and food sovereignty
V.11, No. 4, 2009 – Scaling up and sustaining the gains

V.12, No. 1, 2010 – Livestock for sustainable livelihoods
V.12, No. 2, 2010 – Finance for farming
V.12, No. 3, 2010 – Managing water for sustainable farming

V. 13, No.1, 2011 – Youth in farming
V. 13, No.2, 2011 – Trees and farming

# జీవితానికి విలువను జోడించడం

నీలగిరి బయోస్ఫియర్ రిజర్వు ప్రాంతంలోని దేశీయ తెగలు సరైన సాగు పద్ధతులు, విలువ వృద్ధి ద్వారా వారి జీవనోపాధులను మెరుగుపరచుకున్నారు. వీరంతా కలిసికట్టుగా ఉండడం వలన కలిగే లాభాలను పొందుతున్నారు. ఇలా ఒక సమూహంలా ఏర్పడడం వలన వారి జీవితాలకు, జీవనోపాధులకు విలువను జోడించే విషయంలో వారి సామర్థ్యాలను పెంచుకున్నారు.

నీలగిరి దక్షిణ భారత దేశంలోని పశ్చిమ కనుమలలో ఒక పర్వత ప్రదేశం. ఇది ఆరు ఆదివాసీ గిరిజన తెగలకు పుట్టిల్లు. వీరిలో చాలా మంది పశువులను కాచుకుంటూ, వేటాడుతూ, కంద మూలాలు పోగు చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఈ ప్రాంతమంతా ఎక్కువగా తేయాకు, కాఫీ తోటలతోనూ, వ్యాపార సరళిలో జరిగే కూరగాయల సాగుతోనూ నిండిపోయి ఉంటుంది. ఇంచుమించు 55 శాతం భూమి అటవీ శాఖ అధీనంలో ఉంది. సగటు వర్షపాతం పశ్చిమ ప్రాంతంలో 2000 మి.మీ. నుండి తూర్పు, ఉత్తరం ప్రాంతాలలో 500 మి.మీ. కన్నా తక్కువగా ఉంటుంది. అటవీ భూములలోనూ, వ్యవసాయ భూములలోనూ కూడా గడిచిన 200 సంవత్సరాలలో భూవినియోగంలో మార్పు వచ్చింది. ఎల్లప్పుడూ వాణిజ్యపరమైన జాతులపైపే మొగ్గు చూపడం జరిగింది.

కోటగిరి తాలూకాలోని అరకోడే ప్రాంతం వాన అంతగా పడని ప్రదేశం. ఈ ప్రాంతంలో ప్రబలంగా ఉన్నది ఇరులా తెగ. 18 వ శతాబ్దంలో ఈ ప్రాంతం నీలగిరి పర్వతశ్రేణులకు ఒక ద్వారంలా బ్రిటిషువారికీ, ఇతర వర్తకులకూ పనికివచ్చేది. ఈ కోనలో 350 కి పైగా కుటుంబాలు ఉన్నాయి. వీరికి ఇంచుమించుగా 550 ఎకరాల సాంప్రదాయక సాగు భూమి ఉంది. ఈ ఇరులా తెగ వాళ్ళు వారి భూముల్లో, చిరు ధాన్యాలు, కూరగాయలు, పండ్లచెట్లు పెంచుకుంటారు. ఆహార భద్రతకు, పోషకాహార భద్రతకు ఈ చిరు ధాన్యాలు ఎప్పుడూ మిశ్రమ పంట పద్ధతిలో రకరకాల ఇతర కాయ ధాన్యాలతో, పప్పు ధాన్యాలతో, దుంపలతో, కూరగాయ పంటలతో, ఇంకా ఇతర సాగుచేయనటువంటి ఆహారపు పంటలతో కలగలిపి వేస్తారు. చిరుధాన్యాల సాగును వీరు సామూహికంగా చేపడతారు. భూమిని ఖాళీ చెయ్యడం, వన్య మృగాలు రాకుండా పంటకు కావలి కాయడం, కోతఅనంతరం పంటని నూర్చడంవంటి పనులు వారు పంచుకుంటారు. ఇది సామాజికంగా, సంస్కృతి పరంగా ఒక పటిష్టమైన బంధాన్ని ఏర్పరుస్తుంది. వర్షపాతం, పంటమీద వన్యమృగాలు దాడిచేయ్యడం అన్న విషయాల మీద వీళ్ళ ఆహార భద్రత ఎంతగానో ఆధారపడి ఉంటుంది. ఎన్నో సందర్భాల్లో వీటికి భయపడి ఈ తెగలవారు భూమిని సాగు చెయ్యడం మానివేస్తే చాలా భూములు బీడుపడి, అడవుల్లాగా తయారయ్యాయి.



# ఉత్పత్తుల విలువవృద్ధి

| రైతుల వద్దనుండి తెచ్చిన ఉత్పత్తి | విలువవృద్ధికి చేపట్టిన ప్రక్రియ | మార్కెట్టుకు తయారైన ఉత్పత్తి |
|---|---|---|
| ఎండబెట్టిన కాఫీ గింజలు | గ్రేడింగు, ఎండలో ఆరబెట్టడం, తొక్క తీసి పాలిష్ చెయ్యడం, వేచి పొడిగా దంచి పాకెట్లలో నింపడం | కాఫీ పొడి<br>కాఫీ గింజలు |
| బూరుగుదూది కాయలు | కాయలు విడదీసి, ఎండ బెట్టి, గింజలు తీసి, కుట్టిన గలీబులలో నింపడం | పరుపులు, దిండ్లు, కుషన్లు, గింజలు తీసిన దూది |
| నిమ్మకాయలు | శుభ్రం చేసి, గింజలు తీసి, ఊరగాయ చెయ్యడం లేదా తీపి పదార్థాలతో కలపడం | నిమ్మకాయ ఊరగాయ నిమ్మకాయ మార్మలేడ్ |
| మిరియాలు | శుభ్రంచెయ్యడం, గ్రేడింగు, ఊరగాయ చెయ్యడం, ఎండ బెట్టి పొడి చెయ్యడం, ఎండ బెట్టి గింజలుగా పాకెట్లు కట్టడం | ఊరబెట్టిన పచ్చి మిరియం<br>మిరియాలు<br>మిరియపు పొడి |
| రాగులు | శుభ్రంచెయ్యడం, పొడి చెయ్యడం | రాగి పిండి<br>చిరుధాన్యాల మిశ్రమం<br>బిస్కట్లు |
| తేనెటీగల మైనం | కరిగించడం, వడగట్టడం, లేపనాలుగా చెయ్యడం (తొమ్మిది రకాలు), చేతితో కాండిళ్ళు, సోపులు చెయ్యడం | లేపనాలు, చేతితో చేసిన కాండిళ్ళు, సోపులు |
| తేనె | వడగట్టడం, గ్రేడింగు చెయ్యడం, బాచింగ్, సుగంధ ద్రవ్యాలను, పండ్లను, పప్పులను చేర్చడం | తేనె<br>సుగంధిత తేనె |

ఇంకో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే మిగతా పర్వత ప్రాంతాల్లో భూమి వినియోగం తీరు మొత్తం మారిపోయినట్లుగా ఇక్కడ మారలేదు. కొద్దిగా భూమి మాత్రం కాఫీ సాగు కిందకు వచ్చింది. సాధారణంగా కాఫీని అనేక రకాల పండ్ల చెట్లతోనూ, నీడనిచ్చే చెట్లతోనూ, మిరియపు తీగలతోనూ, బూరుగు దూది చెట్లతోనూ, మరియు ఇతర అటవీ వృక్షాలతోనూ కూడిన వైవిధ్య భరితమైన వ్యవస్థలో పెంచుతారు. ఈ ప్రాంతంలో నివసించే గిరిజనేతరులు కూడా ఇలాంటి పంట పద్ధతినే పాటించారు. దీనికి తోడు, కలపేతర అటవీ ఉత్పత్తుల (నాన్ టింబర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ – ఎన్.టి.ఎఫ్.పి.) సేకరణ వారికి సాంప్రదాయంగా వచ్చే ఉపాధి. ఇదివరలో కుటుంబం మొత్తం అడవిలోకి వెళ్లి ఉసిరికాయలు, కుంకుడుకాయలు, కరక్కాయలు, చెట్ల బెరళ్ళు, వేళ్ళు, వెదురు, ఈత ఆకులు సేకరించి చిన్న చిన్న వ్యాపారులకి అమ్మేవాళ్ళు. ఆ చుట్టుపక్కల నుండి సేకరించిన వెదురుతో పండ్ల బుట్టలు, చేటలు, ధాన్యపు పొనకలు, చాపలు చేయడంలో కొందరు గ్రామస్తులు అత్యంత నైపుణ్యం సాధించారు. వీరు, ముఖ్యంగా వృద్ధులు, గొర్రెల పెంపకం విరివిగా చేపడతారు. పిల్లలు కూడా గొర్రెల పెంపకంలో ఎక్కువగా పాలుపంచుకుంటారు. ఇది కూడా ఇరులా తెగలో అక్షరాస్యత అంతగా లేకపోవడానికి ఒక కారణం. వీరు సేకరించిన అటవీ ఉత్పత్తులనూ, పంటనూ, మేకలనూ కొనడ్డానికి చిన్న చిన్న వ్యాపారస్తులు గ్రామానికి వచ్చి వీరికి బట్టలనూ, కిరాణా సరుకులనూ అమ్మి, వీరి అవసరాలకూ, పండుగలకూ ధనం కూడా ఇస్తారు. సాధారణంగా ఈ వడ్డీ రేట్లు ఎంతో ఎక్కువగా ఉంటాయి కానీ వీరి ఉత్పత్తులను కొనే రేట్లు మాత్రం ఎంతో తక్కువగా ఉంటాయి.

## అరకోడే స్త్రీ మరియు భూ అభివృద్ధి బృందం, బంగ్లపదిగై

నీలగిరి బయోస్ఫియర్ ప్రాంతంలో కీస్టోన్ ఫౌండేషన్ అనే ప్రభుత్వేతర సంస్థ 1995 నుండీ ఆదివాసీ తెగలతో జీవావరణాభివృద్ధికై కృషి చేస్తోంది. ఈ కీస్టోన్ సంస్థ అభివృద్ధిచేసే వృత్తి వ్యాపారాలలో స్థానిక మార్కెటింగ్‌కీ, సేంద్రీయ ధృవీకరణ ఏర్పాట్లకీ, విలువ వృద్ధి జరిపేలా చూడడానికీ పెద్ద పీట వేసింది.

1998–99 సంవత్సరంలో కొంతమంది రైతులు, కలపేతర అటవీ ఉత్పత్తులను సేకరించేవారూ వారి సాంప్రదాయ భూమిని (80 ఎకరాలు) కాపాడుకోవడానికి సమీపాన ఉన్న ప్రైవేటు ఎస్టేటుతో జరిపే న్యాయ పోరాటంలో కీస్టోన్ ఫౌండేషన్ వారి సహాయాన్ని

కోరారు. న్యాయ సంప్రదింపు తోడ్పాటు అందించడంతో పాటు సాంప్రదాయ మిశ్రమ పంట విధానం పునరుద్ధరింపబడింది. ఒక రైతుల రివాల్వింగ్ (తిరుగుడు) నిధి, సామాజిక విలువ వృద్ధి కేంద్రం నెలకొల్పడం జరిగింది.

ఈ పంటలలో మిరియాలు, కాఫీ, బూరుగ, పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాలు, పప్పు దినుసులు మరియు కుంకుడుకాయలు ప్రధానమైనవి. రైతులు పంటలను సేంద్రీయంగా పండించేందుకుగాను వారికి కంపోస్టు, వానపాము ఎరువు, జీవకీటక మరియు తెగుళ్ళ నాశకాల తయారీలో శిక్షణ ఇచ్చి ప్రోత్సహించడం జరిగింది. భూమి ఆరోగ్యంగా ఉండడానికి నేల, నేలలోని తేమ సంరక్షణ పద్ధతులు అవలంభించడం జరిగింది. నీటిని సమర్ధవంతంగా వినియోగించుకునేందుకూ, నీటిని వారిలో వారు పంచుకోవడానికీ హెచ్.డి.పి. హోసు పైపులు, స్ప్రింక్లర్ల వంటి సూక్ష్మనీటిపారుదల

పరికరాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఇప్పటివరకూ ఈ ఫౌండేషన్ 113 రైతులకు కాఫీ సాగులో శిక్షణ ఇవ్వడం జరిగింది.

పొదుపు, రుణాల మంజూరు, విత్తనాల మరియు ఇతర జైవిక ఉత్పాదకాల కొనుగోలువంటి లావాదేవీలు జరపడానికి 2004 లో బ్యాంకులో ఒక రివాల్వింగ్ (తిరుగుడు) నిధి ఖాతా ప్రారంభించారు. బృందం సభ్యులకు వడ్డీ లేకుండా రుణాలు ఇచ్చారు. ఈ నిధులు ప్రాథమిక ఉత్పత్తులనుకొనడానికీ, వాటికి విలువను జోడించడానికి ఉపయోగపడతాయి. ఉత్పత్తులు కాఫీలో 2.5 టన్నులకి, బూరుగుదూది 5.5 టన్నులకి, మిరియం అర టన్నుకి, చిరుధాన్యాలు

1 టన్నుకి, పండ్లు కూరగాయలు, 2.5 టన్నులకి చేరుకున్నాయి. రైతులు సముచితమైన ధరలకు కాఫీ, బూరుగు దూది, మిరియం, పండ్లను విలువవృద్ధి కేంద్రానికి సరఫరా చేసేలా వారిని ప్రోత్సహించడం జరిగింది. కూరగాయలు, ఆకు కూరలు, దుంపలు, పండ్లు వంటి వాటిని తాజా కూరగాయలను అమ్మే సేంద్రీయ మార్కెటింగ్‌వారు కొనేవారు.

## విలువ వృద్ధి

గ్రామంలో గతంలో కూడా కొంత మేరకు విలువవృద్ధి జరిగేది. కాకపోతే ఇంతవరకూ అది వ్యక్తిగత స్థాయిలోనే ఉండేది. ఉదాహరణకి బూరుగుదూది నుండి గింజలను ఇంట్లోనే పాత్రలు ఉపయోగించి తీసేవారు. ఈ పనికి అవసరమైన నైపుణ్యం ఉంది కానీ దీనికి కొంత సాంకేతికను జోడించి మరింత పెద్ద స్థాయిలో చేపట్టాల్సిన అవసరం ఉంది. పారిశుధ్యం, నాణ్యత, తగిన పరికరాలు, పాకేజింగ్ వంటి అంశాల మీద దృష్టి పెట్టడం వలన వారి ఉత్పత్తులను, బహిరంగ మార్కెట్లలోనికి తీసుకురావడం సాధ్యపడింది.

ఈ విలువ వృద్ధి కూర్చే కార్యక్రమం ఒక అద్దె ఇంటిలో మొదలై 2005 నాటికి ఒక సొంత భవనం ఏర్పరచుకొనే స్థాయికి ఎదిగింది. పదకొండుమంది మహిళలు (సరాసరి), ముగ్గురు పురుషులు (పాక్షికంగా) బూరుగు దూది పరుపులు, దిండ్లు, కాఫీ పొడి, మిరియాలు, ఉసిరి ఉత్పత్తులు, ఊరగాయలు, సుగంధ ద్రవ్యాలు, మొదలైన వాటి ప్రాసస్సింగ్‌లో, పాకింగ్‌లో మరియు ఆకులతో చీపుర్ల తయారీ వంటి పనులలో నిమగ్నమైయున్నారు.

## ధృవీకరణ, మార్కెటింగు

ఈ గ్రామంలోని రైతులు సుస్థిరమైన సేద్యపు పరిస్థితులు కలిగి పి.జి.ఎస్. లో (పార్టిసిపేటరీ గారంటీ సిస్టం - భాగస్వామ్య పూచీ విధానం) వారిని నమోదు చేసుకున్నారు. విలువవృద్ధి చేపట్టే బృందాలు తమకు వచ్చిన లాభాలను కొంత నిష్పత్తిలో రైతులలోనూ, విలువవృద్ధికి ముడి సరుకులు సరఫరా చేసిన సేకరణదారులతోనూ పంచుకున్నారు. విలువవృద్ధి ద్వారా గ్రామంలోనే ఉత్పత్తుల విలువ 5–7 రెట్లు పెరిగిపోయింది. పి.జి.ఎస్. ఆర్గానిక్ ఇండియా కౌన్సిల్లో (ఓ.ఐ. సి.) కీస్టోన్ ఒక మెంబరు. దీని కింద 13 బృందాలు నమోదై ఉన్నాయి. ఈ బృందాల యొక్క ఉత్పత్తులు, ప్రధానంగా కాఫీ, మిరియాలు, బూరుగు దూది పి.జీ.ఎస్., ఓ.ఐ. సి. లోగో ను కలిగి ఉండవచ్చు. ప్రస్తుతానికి కాఫీ పాకెట్ల మీద ఈ లోగో ముద్రింపబడి ఉంది. ఈ ఉత్పత్తులు నేరుగా కీస్టోన్ వారి ఎంటర్‌ప్రైస్ శాఖకి అమ్మడం జరుగుతోంది. దీనివలన ఈసంస్థ వీరికి స్థిరమైన పని కల్పించి, నేరుగా ఆ బృందాలకు డబ్బును చెల్లిస్తోంది. హరిత దుకాణాల వినియోగదారులను అనుసంధానం చేయడానికి, ఉత్పత్తి కేంద్రాలు ఔట్లెట్లు ఏర్పాటు చేసి స్థానికంగా మార్కెటింగ్ చేసుకోవడానికి ఈ శాఖ తోడ్పడుతుంది.

కీస్టోన్ సంస్థకి సొంతంగా "ద గ్రీన్ షాప్స్' పేరిట కోటగిరిలో, కూనూర్లో, ఊటీలో, మైసూర్ లో నాలుగు దుకాణాలున్నాయి. ఉత్పత్తిదారులు కూడా "ద హనీ హట్స్" పేరున వారి వారి ఔట్లెట్ల ద్వారా అమ్మకాలు ప్రారంభించారు. ఇవి మసీనా గుడి, మెట్టుపాల్యం, బర్లియార్, బన్నారి, హసనూర్ లో ఉనాయి. ఇవే కాకుండా వివిధ ప్రాంతాలలోని రీటైలు షాపులతో కూడా టైయప్స్ పెట్టుకుంటుంది. వీటిలో ప్రధానమైనవి సేలం, ఆరోవిల్లి, పాండిచేరిలో ఉన్నాయి. మరికొన్ని చోట్లకి కూడా పరిమితంగా ఉత్పత్తులు సప్లై చేయబడుతున్నాయి,

## ప్రభావాలు

విలువవృద్ధి ద్వారా ఉత్పత్తులకు ఎక్కువ ధర లభించింది. ఈ పెరిగిన ధరల వలన రైతులు ఆ మేరకు అధిక ఆదాయాన్ని పొందారు. విలువవృద్ధి వలన పెయ్యి బూరుగు దూది కాయల ధర రూ.140 నుండి రూ. 265 కి పెరిగింది. దిండుగానో, తలగడగానో చేసి మరింత విలువను చేకూర్చినప్పుడు వీటి ధర ఇంకో మూడురెట్లు పెరుగుతుంది. అలాగే కాఫీ గింజలను వేయించి పొడి చేయడం ద్వారా రూ. 50–60 నుండి కిలో రూ. 75 వరకూ పెరిగింది. గతంలో కిలో రూ. 85 పలికే మిరియం ఇప్పుడు విలువవృద్ధితో కిలో రూ. 130 కి అమ్ముడుపోతోంది. తేనె, ఉసిరికాయల వంటి ఇతర ఉత్పత్తుల వెల రెట్టింపయ్యింది. కొన్ని సందర్భాల్లో అది మూడింతలు కూడా అయ్యింది.

ఈ గ్రామంలోని ప్రజల నైపుణ్యాలు, వైఖరులు కేవలం ఉత్పత్తి ప్రక్రియలను ఇనుమడింపచేయడమే కాక కుటుంబాల సర్వతోముఖాభివృద్ధికీ, గ్రామాభివృద్ధికీ కూడా తోడ్పడ్డాయి. సాంకేతిక జోక్యంతో బూరుగుదూదిలో గింజతీత సామర్థ్యం పెరిగింది. పండ్ల ప్రాసెస్సింగ్‌లో సోలారు డ్రయ్యర్లు, డీహ్యుమిడిఫైయ్యర్లు, చిరు ధాన్యాలకు పొట్టుతీసే యంత్రం, ఊరగాయల కొరకు, సుగంధ ద్రవ్యాల కొరకు రబ్బుడు/దంచే యంత్రాలు వాడబడ్డాయి. ఈ మహిళా బృందాలు గ్రామంలోని వారి అవసరాలకై వారి ప్రాంగణంలోనే, దుకాణంలో పొగాకు అమ్మకూడదు అన్నటువంటి కొన్ని నియమాలతో, ఒక చిన్న కిరాణా కొట్టు కూడా ఆరంభించారు.

విలువవృద్ధి బృందం సభ్యులు పంటలను పండించే రైతు బృందాలను కలిసి మాట్లాడి, ఉత్పత్తులు కొనడానికి తరచూ అన్ని పొలాలూ సందర్శిస్తూ ఉంటారు. వ్యవసాయంతోపాటు 36 మంది రైతులు వారి రాబడిని పెంచుకునేందుకు తేనెటీగల పెంపకం చేపట్టారు. దీని వలన పంటలో పరాగ సంపర్కం పెరిగి పంట దిగుబడి కూడా హెచ్చింది. థాయ్ సాక్ బ్రూడ్ వైరస్ వంటి వ్యాధులు అనునిత్యం సమస్యను కలుగచేస్తున్నా తేనెటీగల పెంపకం రైతులకు ప్రోత్సాహకరంగానే ఉంటుంది. ఈ చొరవలు వ్యాపారస్తుల జోక్యాన్ని తగ్గించాయి.

ఈ విలువవృద్ధి కేంద్రం చుట్టూ సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలు అల్లుకుని ఉన్నాయి. ఇటువంటి ఉత్పత్తి మరియు ఉత్పత్తిదారులు ప్రత్యక్షంగా అమ్మకాలలో పాలుపంచుకోవడం సేంద్రీయ /హరిత యత్నాలకు కీలకమైన బాక్వార్డ్ (వెనుకకు) లంకెగా ఉండి కీస్టోన్ ఆశించిన విధంగా వినియోగదారుడినీ మార్కెట్టునూ దగ్గరగా తెస్తుంది.

అయితే గ్రామంలో ఇంత గట్టి ప్రయత్నం ఏ కష్టాలూ లేకుండా ఏమీ అవ్వలేదు. ఇటువంటి సమగ్రమైన విధానాన్ని కొంతమంది రైతుల పద్ధతులు దెబ్బతీస్తూనే ఉన్నాయి. నగదు అవసరాలు వారిని తక్కువ వ్యవధిగల చిక్కుడుకాయల వంటి పంటలను ఏక పంటలుగా వేసేటట్లుగా చేస్తాయి.

ఇంకా చెయ్యవలసినవి చాలా ఉన్నాయి. కానీ మెల్లిగా ఆ పనులు ఊపందుకుంటున్నాయి. ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ కేంద్రాలలో ఈ బృందాల పాత్ర, వాటా పెంచడం.

**Robert Leo and Mathew John**
Keystone Foundation
Groves Hill Road, PB 35
Kotagiri-643217, Niligiris
Tamil Nadu

**E-mail: kf@keystone-foundation.org**

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 7, సంచిక 3
జూన్, 2009

■ పి. ఎ. చాయ

# ఈ మహిళలకు డబ్బులు వేప చెట్లకి కాస్తాయి

దక్షిణ భారత రాష్ట్రమైన కర్ణాటకకు చెందిన రాయచూర్ జిల్లాలోని ముద్దనగుడ్డి గ్రామం మహిళలు ఒకప్పుడు కరువుతో, పేదరికంతో బాధపడేవారు. వారి దురదృష్టాన్ని వారే నిందించుకుంటూ పక్క రాష్ట్రాలకి పనులకోసం వలసపెళ్లేవారు. ఇప్పుడు వారు వందల, వేల రూపాయల విలువగల వ్యాపారం చేస్తూ స్వయండుపాధి పొందుతున్నారు. ఈ మహిళలు విరివిగా దొరికే వేపగింజలను సేకరించి వేపచెక్కను తయారు చేసి అమ్ముతారు. వీరు ఎంతటి విజయం సాధించారంటే, వారు ఒక యు.ఎన్.డి.పి. జాతీయ అవార్డును కూడా పొందారు.



ఈ ప్రక్రియలోని మిగతా పనులలాగే చెత్తను వేరు చెయ్యడం కూడా అందరూ కలిసి చేస్తారు.

కర్ణాటక రాష్ట్రం, రాయచూరు జిల్లాలోని ముద్దనగుడ్డి గ్రామంలోని మహిళలు, పిల్లలు వేసవిలో, వ్యవసాయ పనులు దొరకని సమయంలో వేప గింజలు సేకరించి వారి గ్రామానికి వచ్చే మధ్యవర్తికి అమ్ముతారు. ఒక వారంలో ఒక మహిళ దాదాపు 100 కే.జీ.ల గింజలు సేకరించి 300–400 రూపాయల వరకూ సంపాదిస్తుంది. కర్ణాటక నుండి కొన్ని టన్నుల కొద్దీ వేప గింజలు ఉత్తర భారత దేశంలోని పెద్ద పెద్ద పరిశ్రమలకి ఎగుమతి చేయబడుతున్న విషయం చాలామందికి తెలిసున్న విషయమే. ఈ గింజలనుంచి నూని తీసి ఎక్కువ ధరకి అమ్ముతారు. గింజలు సేకరించిన వారికి తక్కువ డబ్బులే వస్తాయి కానీ,

మధ్య దళారులు మాత్రం వేల రూపాయలు సంపాదించుకుంటారు. నూనె తీసిన తర్వాత వేప చెక్కను కూడా అమ్మివేస్తారు. కాకపోతే ఈ చెక్కకు ఎరువుగా కానీ, బయోపెస్టిసైడ్‌గా కానీ పనికివచ్చే లక్షణాలు

ఉండవు.

## స్థానికంగా ఉన్న మంచి అవకాశాలను గుర్తించడం

రైతులు వేపచెక్కను ఇతర కంపోస్టులాగే ఉపయోగిస్తారు. దీన్ని చెక్క అని పిలిచినా నిజానికి ఇది పొడిలా ఉంటుంది. (చూడండి బాక్స్, పుట. –). కాబట్టి దీనిని మట్టిలో ఎప్పుడైనా వేసి కలిపివేయచ్చు.

దుక్కిలో కూడా వేయవచ్చు. పంటలలో పోషకాహార లోపాలు తలెత్తినప్పుడు కూడా రైతులు వేపచెక్కను మట్టిలో కలుపుతారు. ఇది చూసి, స్థానిక రైతులు ఒక మంచి వ్యాపార అవకాశాన్ని దళారుల

పాలుచేసి, వారు నష్టపోతున్నారని సేజూ జార్జి అనే సామాజిక కార్యకర్త గమనించారు. ఆ వేపచెక్కను స్థానికంగానే తయారు చేసి అమ్మినట్లయితే పేద మహిళలు కొంత డబ్బు సంపాదించుకోగలరని అనుకున్నారు. ఇందుకుగాను ఆయన మరికొంతమంది స్నేహితులతో కలిసి జాగృత మహిళా సంఘటన (జే.ఎం.ఎస్.) అనే సంస్థను మొదలుపెట్టారు. ఈ జే.ఎం.ఎస్. సంస్థ కింద ఎన్నో స్వయంసహాయక బృందాలు ఏర్పడ్డాయి. ఒక్కో బృందం ఒక్కోరకమైన, టెర్రకోటా నగలు, హెర్బల్ మందులు వంటి ఉపాధి మార్గంలో పనిచేస్తుంది. జే.ఎం.ఎస్. ఈ మహిళలకు శిక్షణను, పబ్లిసిటీనీ, మార్కెట్ అవకాశాలనూ కల్పిస్తూ ఒక సమాఖ్యలాగ పనిచేస్తుంది. మొట్టమొదట మేము ఈ మహిళలందరినీ కూడగట్టడానికి ప్రయత్నించాము. అలా వారు స్వయంసహాయక బృందాలుగా ఏర్పడ్డారు. ఆటు తర్వాత మేము ఆదాయ మార్గాల కోసం అన్వేషించాము. స్థానికంగా లభ్యమయ్యే సహజ వనరులను ఉపయోగించుకోవాలన్నది మా ఉద్దేశ్యం. చివరికి మాకు వేప దొరికింది,' అని గుర్తు చేసుకుంటారు సేజూ జార్జి.

ఈ విధంగా ముద్దనగుడ్డిలోని ఒక పధ్నాలుగుమంది మహిళలతో ఝూసీ రాణీ మహిళా సంఘం అన్న స్వయం సహాయక బృందం ఏర్పడింది. వీరందరూ వేపచెక్కను ఉత్పత్తి చెయ్యాలని నిర్ణయించుకున్నారు. కానీ ఎలాగ చెయ్యాలో ఎవరికీ తెలియదు. వేప గింజలను దంచడానికి ఏదైనా చిన్న యంత్రం ఉంటుందేమో అని సేజూ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ వారిని కనుగొనగా, వారు ఉందని చెప్పారు. కాకపోతే దాని ఖరీదు 5 లక్షలు. పాపం రోజుకి పది, ఇరవై సంపాదించుకునే ఈ మహిళలు అది ఎలా కొనుక్కోగలరు? అప్పుడు వారికి వేప గింజలను ట్రాక్టరుతో తొక్కించాలన్న ఆలోచన వచ్చింది.

అలా ఈ పద్ధతి ఏడేళ్ళ ముందు మొదలై ఇప్పటికీ కొనసాగుతోంది.

### వేపచెక్కను స్థానికంగా అమ్మడం

ఈ మహిళా సంఘంలోని సభ్యులందరూ వేప గింజలను కూడగట్టేపనిలో పాలుపంచుకుంటారు. ఇద్దరేసి కలిసి ఏడు జట్లుగా చుట్టుపక్కల గ్రామాలకి వెళ్తారు. ఆ ఊరిలోని వారిని కలవడానికి ఏ గుడి ఆవరణో, పాఠశాలో ఎంచుకునేవారు. ఆ గ్రామంలోని మహిళలూ, పిల్లలూ వారు సేకరించిన గింజలు అమ్మడానికి అక్కడికి వచ్చేవారు. అయితే ఇది అంత సులభంగా ఏమీ జరగలేదు. 'మేము గింజలు కూడగట్టడానికి వెళ్తే కొంతమంది దళారులకు కోపం వచ్చింది. కొంతమంది మమ్మల్ని బెదిరించారు. వారు గ్రామస్తులకు ఒక కిలో గింజల మీద ఒక అర్ధ రూపాయి ఎక్కువ ఇవ్వచూపారు. కానీ ఆ గ్రామస్తులు మాకు స్నేహితులూ, బంధువులూ అవ్వడం వలన వారు వారి బుట్టలో పడలేదు. ఇది చూసి మేము గింజలను కొనే ధరను పెంచాము. ఆ దళారులు పూర్తిగా ఈ వ్యాపారం నుండి తొలగిపోయారు." అంటూ గుర్తు చేసుకుంటుంది బృందం సభ్యురాలు చిన్నమ్మ. అన్నిగింజలు కూడగట్టుకున్నాక వాటిని వీరు పోత్నాల్ అన్న గ్రామానికి తరలిస్తారు. ఇక్కడ ఇంకొక బృందం వీటిని నిలువ చేసుకునే చోటును ఇస్తుంది.

ఎన్నో కష్టనష్టాలకోర్చి ఈ బృందం సభ్యులు మొదటి సంవత్సరంలో, 1999 లో ఏడు టన్నుల వేపచెక్కను ఉత్పత్తి చేశారు. కానీ కొనేవారేరి? చిగురు అన్న బ్రాండు పేరుతో ఈ వేప చెక్క గురించి తెలియచెప్పాలని ఒక మూడు చక్రాల బండికి బ్యానర్ కట్టి గ్రామాలలో తిప్పేటట్లు సేజా ఏర్పాటు చేశారు. అయితే వీరికి రసాయనిక ఎరువుల కంపెనీల నుండి కూడా విరోధం ఎదురైంది. ఎందుకంటే వారి బానర్ లో "రసాయనిక ఎరువులు వాడకండి. అవి మీ భూములను నాశనం చేస్తాయి. నేల సారాన్ని పెంచడానికి చిగురు వేప చెక్కను వాడండి." అని రాసుంది.

కొన్ని రోజులు అసలు ఏమీ అమ్మకాలు జరగలేదు. ఇంక రైతులకు ఎలాగో ఒకలాగా నచ్చచెప్పాలని అనుకున్నారు. అప్పుడు వారు 50 కిలోల వేపచెక్కను ఒక వందమందికి పైగా రైతులకు ఇచ్చి వాడమని, పంట చేతికొచ్చాక డబ్బులియ్యమన్నారు.ఈ ప్రకటన పద్ధతి రైతులకు ఏమీ బోధపడలేదు. ఆ రైతులు వేపచెక్కను వాడుకున్నారు కానీ దురదృష్టవశాత్తూ ఏ ఒక్కరూ కూడా ఆ ఖరీదును వీరికి తిరిగి ఇవ్వలేదు.

అదే సమయంలో సేంద్రీయ వ్యవసాయం మీద బాగా ప్రచారం జరిగేది. అప్పటి వ్యవసాయ మంత్రి శ్రీ హెచ్.కే. పాటిల్ గారు కొంతమంది రైతులను కలిసిన పిమ్మట ఈ భావాల ప్రాముఖ్యతను గ్రహించారు. ఇది రైతులు సుస్థిరమైన వ్యవసాయాన్ని చేపట్టేలా కర్ణాటక ప్రభుత్వం ఒక సేంద్రీయ వ్యవసాయ విధానాన్ని అమలుచేసేందుకు దారితీసింది. దీని వలన సేంద్రీయ ఎరువులు, బయోపెస్టిసైడ్లు మార్కెట్ చేసుకునే అవకాశం గణనీయంగా పెరిగింది. సహజ సమృద్ధ అన్న సేంద్రీయ రైతుల సంఘం ఎక్కువ మోతాదులో బయోపెస్టిసైడ్లు, వానపాము ఎరువు కోసం చూస్తూఉంది. వారిని సేజా జార్జి కలిసి, వారికి ఎంత కావలిస్తే అంత వేపచెక్కను తాను అందించగలనని భరోసా ఇచ్చాడు. అప్పుడు ఆ వేపచెక్కను బెంగుళూరు తీసుకుని వచ్చి రైతులకు పంచారు.

'ఇది నాకు చాలా ఉపయోగపడింది. నా పంటకు ఏ తెగులూ, చీడా కూడా రాలేదు.' అని మల్బరీ, ద్రాక్ష పండించే దేవనహళ్లి, బెంగుళూరుకు చెందిన రైతు శ్రీ శివనాపూర్ రమేష్ అంటారు.

అప్పటి నుండి మార్కెట్ గురించిన చింత లేకపోయింది. ఇప్పుడు ఆ వేపచెక్క హుబ్లి, బెల్గాం, గోవా, మహారాష్ట్ర వంటి ప్రాంతాలకు ఎగుమతౌతోంది. ఏడాది ఏడాదికీ ఈ వ్యాపారం పెద్దదవుతోంది. గత సంవత్సరం ఝూసీ మహిళా బృందం వారి టర్నోవరు 4,00,000 రూపాయలు. ఈ సంవత్సరం 100 టన్నుల ఉత్పత్తితో అది 5,00,000 కు చేరుకుంది.

## వేప చెక్క తయారీ మరియు వాడకం

వేప గింజలు సేకరించిన తర్వాత వాటిని పొడినేల మీద పొయ్యాలి. గింజలు ఎండాక, చెత్తా చెదారం ఉంటే తీసి పారెయ్యాలి. ఈ శుభ్రపరచిన గింజలమీదనుంచి అవి బాగా నలిగే వరకూ ఒక ట్రాక్టరును పోనివ్వాలి. అప్పుడు మహిళలు ఈ పదార్థాన్ని తీసి జల్లిస్తారు. ఇందుకొరకు పైన ఇచ్చిన ఫోటోలో చూపబడిన విధంగా స్థానికంగా లభించే వైరు జల్లెడను ఉపయోగిస్తారు. ఈ పదార్థంలో దాదాపు మూడొంతులు భాగం వాడడానికి సరిపోయేంత సన్నగా ఉంటుంది. మిగిలిన గింజలను ఇతర పదార్థాన్నీ పూర్తిగా సన్నగా అయ్యేవరకూ తిరిగి నలగ్గొట్టాలి. ఇలా నలగగొట్టి జల్లించిన పదార్థాన్ని వేపచెక్క అంటారు. ఈ మహిళలు వేపగింజల నుండి నూనె తియ్యరు కాబట్టి ఆ నూనె గింజలలోనే ఉండిపోతుంది. నాణ్యతాపరంగా ఇది చాలా మంచి విషయం. ఎందుకంటే ఈ నూనెలో ఉపయోగపడే అంశాలుంటాయి. వేపనూనెను కలిగిన ఉత్పత్తులను వ్యవసాయంలో కనుక ఉపయోగించినట్లయితే అవి కీటకనాశినిగా పనిచేసి, పురుగులను పారద్రోలి, పోషకాలను కూడా అందిస్తుంది. పారిశ్రామికంగా వేప గింజలు నలగ్గొట్టినప్పుడు, ముందుగా వేప నూనె తీసేసి, ఆ మిగిలినది వేపచెక్కగా అమ్మడం జరుగుతుంది. ఇది ఉపయోగకరంగా ఉండదని, పారిశ్రామిక ఉత్పత్తి మంచి నాణ్యత కలిగిఉండదని రైతులు అంటారు.

### ప్రభావాలు, సుస్థిరత

చిన్నగా మొదలైనా ఈ ప్రాజెక్టుయొక్క ప్రభావం చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఇదివరకు వలసపోయే స్త్రీలు ఇప్పుడు గ్రామంలోనే ఉంటున్నారు. గింజలు సేకరించడందగ్గర నుండి ఎగుమతి చేయడంవరకూ వీరు ఎన్నో పనులు చేస్తారు. బృందం సభ్యురాలైన మరియమ్మ విద్యాభ్యాసం అంతగా లేకపోయినా జామా ఖర్చుల పత్రాలన్నీ చూసుకుంటుంది. వేపచెక్కంతా అమ్ముడుపోయాక వచ్చిన లాభాన్ని సభ్యులందరికీ పంచుతుంది. "ఇదివరకు పొట్ట చేత్తో పట్టుకుని పట్టణాలకి పోయేవాళ్ళం. ఇప్పుడు మా సమస్యలన్నీ తీరిపోయాయి. ఇప్పుడు ఇక్కడే డబ్బు సంపాదించుకుంటున్నాం. కొంత డబ్బు పొదుపు కూడా చేసుకుంటున్నాం,"అంటుంది గర్వంగా సుశీలమ్మఅన్న బృందం సభ్యురాలు. మొదట్లో కొంతమంది గ్రామస్తులు వీరు తలకెత్తుకున్న పనిని చూసి వేళాకోళం చేసేవారు. ఎనా భర్త ఈ పని నువ్వెందుకు చేస్తున్నావంటూ అభ్యంతరపెట్టేవారు. కానీ ఆయన బరువు బాధ్యతలు కొంచెం తగ్గడం వలన నన్ను మెచ్చుకున్నారు. ఇప్పుడు నేను ఈ పనిలో ముందుకి వెళ్ళడానికి ఆయన నన్ను ప్రోత్సహిస్తారు,"అంటుంది ఇంకొక బృందం సభ్యురాలు.

ది యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం గ్రామీణ మహిళల ఔత్సాహిక వ్యాపారాలను ప్రోత్సహిస్తుంది. ప్రతి సంవత్సరం చిన్న చిన్న ఔత్సాహిక వ్యాపారవేత్తలను గుర్తించి ఎపార్ట్నర్స్ ఇన్ చేంజ్"

(మార్పులో భాగస్వాములు) అన్న జాతీయ అవార్డు ఇస్తుంది. 2006 లో ఝూసీ జట్టు నాయకురాలు చిన్నమ్మ ఈ అవార్డుకు ప్రతిపాదించబడింది. 690 మంది ఇతర ఔత్సాహిక వ్యాపారవేత్తలను తోసిరాజని ఈ అవార్డును గెలుచుకుంది. ఆమె అప్పటి భారత ప్రభుత్వపు వాణిజ్య మంత్రి గౌరవనీయులైన శ్రీ కమలనాథ్ చేతులమీదుగా 2,00,000  రూపాయల విలువగల ఈ అవార్డును అందుకున్నారు.

ఈ ప్రాంతంలో  ప్రతి రైతు తన  పొలం చుట్టూ, ముఖ్యంగా చేల గట్ల మీద అనేక వేపచెట్లు పెంచే ఆనవాయితీ ఉంది. కాబట్టి ఈ వ్యాపారం ఇంకా వృద్ధిచెందే అవకాశం ఉంది. వేప కరువును తట్టుకునే చెట్టు. దీనికి చీడపీడలు కూడా పెద్దగారావు. కాబట్టి ఈ చెట్టు పెంచడానికి నీరు, ఎరువులు, పురుగు మందులవంటివి అవసరం లేదు. వేప చెట్టు ఉన్న ఏ రైతైనా కరువు సంవత్సరాలలో సైతం కొంత ఆదాయాన్ని పొందగలడు. ఇదివరకైతే రైతులకి వేప గింజల ప్రాధాన్యత తెలియనందున వాటినుండి ఏ విధమైన ఆదాయం పొందేవారు కాదు. కానీ ఇప్పుడు ఇక్కడ పరిస్థితి మారింది. రైతులు వారి వేపగింజలను ఏ పరిశ్రమలకో, వారి తాలూకు మధ్యవర్తులకో కాకుండా ఈ మహిళా బృందాలకే విక్రయిస్తున్నారు.  ఈ రైతులు వారు కొంత ఆదాయం పొందుతూనే వారి గ్రామంలోని మహిళలకు మేలుచేకూర్చాలని అనుకుంటున్నారు.

## విజయాలే పునాదిగా ...

ఈ మహిళల విజయానికి దోహదం చేసిన విషయాలు – ఈ మహిళలు వారి కాళ్ళ మీద వారు నిలబడాలనుకోవడం.  వారు కష్టపడే తత్త్వం, కొత్తదనాన్ని స్వీకరించగల స్వభావం కలిగిఉండడం. వారు ఒక దృఢమైన ఐకమత్యం గల బృందంగా ఏర్పడ్డారు. వారికి స్థానిక సంస్థల, ప్రజల తోడ్పాటు కూడా ఉంది. వారు అంతగా చదువుకోకపోయినా వెనుకాడలేదు. కానీ నేర్చుకోవాలన్న ఆసక్తి మాత్రం ఉంది. కర్ణాటక ప్రభుత్వం వారు సేంద్రీయ వ్యవసాయానికి తోడ్పాటు నందించాలన్న నిర్ణయం సరిగ్గా వారి ఉత్పత్తి సిద్ధంగా ఉండి, డిమాండు లేని సమయంలో వచ్చింది.

ఝూసీ బృందంలో ఇప్పటికీ ముందుఉన్న పధ్నాలుగుమంది సభ్యులూ ఉన్నారు. కాగా ఈ బృందం మరింత విస్తరించే ఉద్దేశ్యంలో ఉంది. గింజలు సేకరించి, నిలువచేసుకోవడానికి సరిపడా స్థలాన్ని కూర్చుకోవడం, వేపచెక్కను ఉత్పత్తి చేయడం వారి ప్రధాన ప్రాధాన్యతా అంశాలు. వేప విత్తనాలను దంచడానికి వారికి ఒక యంత్రం కావాలి. ఎవేప నూనె తీసి, పాకింగు చేసే యూనిట్‌ను నెలకొల్పడం మా భవిష్య ప్రణాళికలో ఒక భాగం'అని అంటారు నేజు.

దశాబ్దాల కిందట గ్రామస్తులు నాటిన చెట్లు ఇప్పుడు స్త్రీలకు ఆర్థిక స్థిరత్వాన్ని కలిగిస్తున్నాయి. ఒక్కోసారి కుటుంబాల జీవనోపాధి ఈ మహిళల మీదే ఆధారపడి ఉంటుంది! ఈ విజయం వెనకాల ఉన్నది ఒక సామాన్యమైన వేప చెట్టు. ఈ సహజ వనరే చాలా గ్రామాలకు ఊపిరయ్యింది.

**P. A. Chaya**
Volunteer, Sahaja Samrudha Organic Farmers' Association of Karnataka, c/o Hanumantha Rao Dore, Behind Good Luck Hotel, Near Pappu Advocates, S B Temple Road, Gulbarga - 585 103, Karnataka, India.

E- mail: chayaapk@gmail.com

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 11, సంచిక 3 జూన్, 2009

www.leisaindia.org

a website for learning and sharing experiences on LEISA practices.




Main features

- Space to share your LEISA experience
- A source for LEISA practices followed by farmers
- An archive of LEISA India magazines -English and regional editions (Tamil, Kannada, Hindi, Oriya and Telugu)
- Photos and videos on LEISA practices
- Interesting cases of people following LEISA practices

▬ ఎస్.ఆర్. ఉమేష్, ఎ.బి. చంద్ర మోహన్, జి.రవి బాబు, పి.ఎ.పదియార్, ఎం.జె. ఫిలిప్స్, సి.వి.మోహన్, బి. విష్ణు భట్

# భారతదేశంలో రొయ్యల పెంపకందారులు: చిన్నతరహా రైతుల సాధికారత

చిన్న, చిన్న, స్థానిక పరిస్థితులకనువైన నిర్వహణ పద్ధతులను పాటించడం ద్వారా రొయ్యల చెరువుల్లో వ్యాధులు సోకే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించడం జరిగింది. సమిష్టిగా పనిచేయడం ద్వారా రొయ్యల పెంపకాన్ని సుస్థిరపరచుకొని, చిన్నకారు రైతులు బహుళ ప్రయోజనాలను పొందారు. ఈ రంగంలోని పలు వ్యక్తులు క్రియాశీలకంగా పాల్గొని ఇతోధికంగా కృషి చెయ్యడమే ఈ రొయ్యల చెరువుల సుస్థిరతకు మూల కారణం.

ఎగుమతుల ద్వారా చెప్పుకోదగ్గ స్థాయిలో ఆదాయం ఆర్జించడం, మంచి ఉద్యోగావకాశాలు కల్పిచడం ద్వారా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో రొయ్యల పరిశ్రమ కీలక పాత్ర వహిస్తోంది. ప్రస్తుతం తీరప్రాంతపు అక్వాకల్చర్‌కి రొయ్యల పెంపకం పర్యాయపదంగా మారింది. ఇది చాలావరకూ చిన్నకారు రైతులే చేపడుతున్నారు. మొత్తం రొయ్యల పెంపకంకింద ఉన్న విస్తీర్ణంలో 90 % రెండు హెక్టార్ల కన్నా తక్కువ విస్తీర్ణం గల చిన్న, చిన్న పెంపకందార్లదే. మొత్తం రొయ్యల ఉత్పత్తిలో 80 % ఈ చిన్న కమతాలదే.

రొయ్యల పెంపకందార్లలో అత్యధిక శాతం మందికి రొయ్యల పెంపకాన్ని గురించిన సాంకేతిక సమాచారం అందుబాటులో లేదు. రొయ్యల పెంపకం మీద రైతుల అవగాహన కూడా అంతంత మాత్రమే. అటు ప్రభుత్వం కానీ, ఇటు రైతులు కానీ కాలుష్యం, వైరస్ వ్యాధులు, ట్రేసబిలిటీ (జాడ తీయడం), ఆహార సురక్షత వంటి అంశాలు విసిరే సవాళ్ళను ఎదుర్కోవడానికి సిద్ధంగా లేరు. గ్రామ స్థాయిలో విస్తరణా కార్యక్రమాలు అరకొరగా ఉండడం వలన సాంకేతిక సమాచారం రైతులకు సమర్ధవంతంగా చేరటంలేదు. విస్తరణ సేవలలో సాంప్రదాయ బద్ధమైన టాప్ – డౌన్ (పై నుండి – కిందకి) పద్ధతి వలన కొంతమేరకే లాభం కనిపిస్తుండడంవలన సమర్ధవంతమైన సమన్వయంతో, సరైన స్థాయిలలో సంయోగం చెందే బాటం – అప్ (కింది నుండి పైకి) పద్ధతిని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది.

దీనికి ప్రతిస్పందనగా, ఈ రంగం సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా, 2000 సంవత్సరంలో భారత ప్రభుత్వంవారి సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి అథారిటీ (ఎం.పి.ఇ.డి.ఎ. – మెరైన్ ప్రాడక్ట్స ఎక్స్‌పోర్టు డెవలప్మెంట్ అథారిటీ) ఆసియా పెసిఫిక్‌లోని అక్వాకల్చర్ కేంద్రాల నెట్వర్క్ (నెట్వర్క్ ఆఫ్ అక్వాకల్చర్ సెంటర్స్ ఇన్ ఏసియా పెసిఫిక్ – ఎన్.ఎ.సి.ఎ.) వారి సాంకేతిక సలహాతో రొయ్యలలో వ్యాధుల నివారణ మరియు కోస్తా ప్రాంతాల నిర్వహణ అన్న ప్రాజక్టును మొదలు పెట్టారు. భారతదేశంలో రొయ్యల పెంపకం రంగంలో వ్యాధులు మరియు పర్యావరణ సమస్యలను పరిష్కరించి, చిన్న తరహా రొయ్యల పెంపకందారులు జీవ భద్రత, ఆహార సురక్షత, మరియు పర్యావరణ రక్షణ వంటి విషయాలలో ఉన్నత నాణ్యతా ప్రమాణాలను పాటించేలా చూడడం ఈ ప్రాజక్టు యొక్క లక్ష్యాలు. చిన్నతరహా రొయ్యల పెంపకందార్లను అక్వాకల్చర్ క్లస్టర్స్‌గా ఏర్పరచి రొయ్యల ఆరోగ్యం మరియు నాణ్యతా నిర్వహణ విషయంలో సామర్ధ్యాలను పెంచాలన్నది ప్రాజక్టు యొక్క ఉద్దేశ్యం.

## కార్యక్రమం ప్రారంభం

ఒక బేస్‌లైన్ సర్వే జరిపిన తర్వాత, 2001 లో ఆంధ్ర ప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాలోని 365 చేపలచెరువుల మీద, రొయ్యల వ్యాధులు ప్రబలడానికి, తక్కువ దిగుబడి రావడానికి గల ప్రధాన కారణాలను తెలుసుకోవడానికి ఒక అధ్యయనం చేపట్టడం జరిగింది. ఈ అధ్యయనం యొక్క ఫలితాల మీద ఆంధ్ర ప్రదేశ్ రైతులతోనూ, ఇతర ఎజన్సీలతోనూ విస్తృతమైన చర్చలు జరిపి, ఆంధ్ర ప్రదేశ్ లోని రొయ్యల పెంపకం వ్యవస్థను మెరుగుపరచడానికి ఈ అధ్యయనం ఫలితాలు ఆచరణాత్మకంగా ఎలా ఉపయోగపడగలవో అన్న అంశం మీద ఒక నిర్ణయానికి రావడం జరిగింది. వ్యాధులు ప్రబలడానికీ, ఉత్పత్తి తగ్గిపోవడానికీగల కారణాల ఆధారంగా, ఆ కారణాల వలన ఏర్పడే నష్టాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఉండే ఉత్తమ నిర్వహణా పద్ధతులు (బెస్ట్ మానేజ్మెంట్ ప్రాక్టీసెస్ – బి.ఎం.పి.లు) రూపొందించడం జరిగింది.

2002 సంవత్సరంలో పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాలోని మూడు గ్రామాలలో ఐదు ఎంపిక చేసిన ప్రైవేటు క్షేత్రాలలో మొత్తం పది చెరువుల్లో ప్రదర్శనలు జరుపబడ్డాయి. ప్రమాద నిర్వహణా వ్యూహాలను గురించిన సమాచారాన్ని మరింతగా రైతులకు తెలియచెప్పడానికి ఈ ప్రదర్శనలు ఉపయోగపడ్డాయి.

ఉత్తమ నిర్వహణ పద్ధతులు రొయ్యలలో వ్యాధులను పూర్తిగా తొలగించలేకపోయినప్పటికీ, వీటి ఫలితాలు చాలా ఆశాజనకంగా ఉన్నాయి. ఈ ప్రదర్శనా క్షేత్రాలలో, 80 % క్షేత్రాలలో 2001 లో ఉన్న నష్టాల నుండి 2002 లో 80 % క్షేత్రాలు లాభాలను చవి చూసాయి. 2002 లో జిల్లా స్థాయి వర్క్షాపులో నెల్లూరు, భీమవరం నుండి వచ్చిన 470 కి పైగా రైతులు ఈ ప్రదర్శనా ఫలితాలకు సానుకూలంగా స్పందించి, ఈ ఉత్తమ నిర్వహణా పద్ధతులను మరింత ఎక్కువమంది రైతులకు చెప్పడానికి ఇలాంటి ప్రదర్శనా కార్యక్రమాలను మరింత విరివిగా చేపట్టడానికి సత్వర తోడ్పాటు నందించాలని కోరారు.

గ్రామంలోని రైతులు ఉత్తమ నిర్వహణా పద్ధతులు విస్తృతంగా పాటించేటట్లు ప్రోత్సహించడానికి 2003 లో ఈ కార్యక్రమాన్ని వ్యక్తిగత ప్రదర్శనాక్షేత్రాల నుండి రైతు బృందాలకు విస్తరించడం జరిగింది. ఎన్.ఎ.సి.ఎ./ఎం.పి.ఇ.డి.ఎ. కోర్ జట్టు ఎంపిక చేసిన గ్రామాలలో నివాసముండి, అక్వాకల్చర్ స్వయంసేవక బృందాలను ఏర్పాటు చేసి అనేక పద్ధతులలో వారి సామర్ధ్యాలను పెంచారు.

## ప్రాజెక్టు కాలంలో చేపట్టిన కీలకమైన చర్యలు

- ౨౦౦౦: రొయ్యల పెంపకంలో ఎదురయ్యే వ్యాధుల గురించిన ప్రాథమిక అంచనా అధ్యయనం (బేస్‌లైన్ స్టడీ)
- ౨౦౦౧: డబ్ల్యూ.ఎస్.ఎస్. (వైట్ స్పాట్ సిండ్రోం ) సోకడానికి, పి. మోనోడాన్ పెంచే చెరువుల్లో దిగుబడి తగ్గడానికీ గల కారణాలను గుర్తించడానికి ఆంధ్ర ప్రదేశ్ లోని ౩౬౫ చెరువులపై లాంగిట్యూడినల్ ఎపిడిమియోలాజికల్ అధ్యయనం
- ౨౦౦౨: అలా గుర్తించిన ప్రమాద కారణాంశాలను ఎదుర్కోడానికి క్షేత్రస్థాయిలో సందర్భాన్ని బట్టి బి.ఎం.పి. లను రూపొందించడం. ఎంపిక చేసిన క్షేత్రాలలో బి.ఎం.పి. లను పరీక్షించడం.
- ౨౦౦౩: ఒక క్లస్టర్ లోని రైతులందరూ బి.ఎం.పి. లను సమర్ధవంతంగా పాటించడానికి క్లస్టర్ ఫార్మింగ్ విధానాన్ని రూపొందించి పరీక్ష చేయడం.
- ౨౦౦౪: బి.ఎం.పి. ల అమలును మరెన్నో క్లస్టర్లకు విస్తరించడం. కొన్ని బి.ఎం.పి.లను హేచరీల వంటి దిగువ దశ కార్యకలాపాలకు కూడా వర్తింపచేయడం.
- ౨౦౦౫: బి.ఎం.పి. లను సమీక్షించి, పరిష్కరించడం మరియు పెంపకం పనులలో ఒక్కో దశకీ బి.ఎం.పి. విస్తరణ కరపత్రాలను రూపొందించడం.
- ౨౦౦౬: బి.ఎం.పి. కార్యక్రమాన్ని ఐదు రాష్ట్రాలలోని క్లస్టర్లకు విస్తరించడం. క్లస్టర్ పద్ధతిని కొనసాగించడానికి సంస్థాగతమైన సుస్థిర అక్వాకల్చర్ సొసైటీలను స్థాపించాలనుకోవడం.
- ౨౦౦౭: ఎం.పి.ఇ.డి.ఎ./ఎన్.ఎ.సి.ఎ. ప్రాజక్టు కార్యకలాపాలను నెరవేర్చడానికి నేషనల్ సెంటర్ ఫర్ సస్టైనబుల్ అక్వాకల్చర్ సంస్థను నెలకొల్పి ప్రారంభోత్సవం చేయడం.

సమాచారాన్ని పంచుకోవడానికి, 'సేవలు అందించే వారికి – రైతులకు' మధ్య అనుసంధానం కుదర్చడానికి వారం వారం రైతు సమావేశాలు నిర్వహించారు. ఈ విధంగా రొయ్యల ఆరోగ్యం, రొయ్యల చెరువులలో అందరికీ ఎదురయ్యే సమస్యల గురించి అందరూ సమిష్టిగా భాగస్వామ్య పద్ధతిలో ఎదుర్కోవడం జరిగింది. (సమిష్టిగా ప్రణాళిక వేసుకోవడం, నిర్ణయాలు తీసుకోవడం, పంట పనులు చేసుకోవడం)

### కార్యక్రమం విస్తరణ

బృంద స్థాయిలో ఉత్తమ ఆచరణ పద్ధతులు విజయవంతమవ్వడంతో, ఈ కార్యక్రమాన్ని ఇంకొక మెట్టు పెంచి 2004 లో ఒక సముద్రపు చిన్న కయ్య (వారందరూ సమిష్టిగా ఉపయోగించే నీటి వనరు) పెంబడే గల క్లస్టర్లలో అందరూ పాటించేలా బి.ఎం.పి.లను ప్రోత్సహించడమైనది. ఒక్కో సంఘంలో 20 –75 మంది రొయ్యల రైతులు ఉంటారు. వీటిలో సభ్యత్వం పూర్తిగాఐచ్ఛికం. ఒక్కో సంఘానికీ వాటి సొంత మార్గదర్శకాలు ఉండి వాటిని అవి అమలుపరుస్తాయి. ఈ మార్గదర్శకాలనూ, బి.ఎం.పి.లు సంఘాలు పాటిస్తున్నాయో లేదోనని ప్రతి సంవత్సరం ఎం.పి.ఇ.డి.ఎ. ఈ సంఘాలను తనిఖీ చేస్తుంది. ఇంకా ఈ సంఘంలోని రైతులందరూ ఎటువంటి ఆంటీబయోటిక్స్‌నూ, రాసాయనాలనూ ఉపయోగించబోమని ఒప్పుకున్నారు. సభ్యులు తమలో నుండిగానీ నిర్దేశిత విద్యార్హతగల ఒక వ్యక్తిని గానీ కోఆర్డినేటర్ (సమన్వయకర్త)గా ఎంచుకుంటారు. సంఘ నిర్వహణలో, ఉత్తమ ఆచరణ పద్ధతులలో, విస్తరణా పద్ధతులలో జాతీయ సుస్థిర అక్వాకల్చర్ కేంద్రం (నేషనల్ సెంటర్ ఫర్ సస్టైనబుల్ అక్వాకల్చర్ కేంద్రం – ఎం.సి.ఎస్.ఎ.) వారు ఈ కోఆర్డినేటర్‌కు తర్ఫీదునిస్తారు. ఈ సంఘాలలో బి.ఎం.పి.లను అమలుచేయడం, సంఘంలోని రైతులను ఎన్.ఎ.సి.ఎ.కు అనుసంధానించడం కోఆర్డినేటర్ విధి. ఒక్కో ఎన్.ఎ.సి.ఎ. ఫీల్డు మానేజరు ఇలాంటి పది సంఘాల కార్యకలాపాలను సమన్వయము చేస్తారు.

ఎం.పి.ఇ.డి.ఎ. వారి సంఘాల పథకం సొసైటీ కో–ఆర్డినేటర్ను నియమించడానికి మొదటి రెండేళ్ళూ పాక్షిక ధన సహాయాన్ని అందచేస్తుంది. క్షేత్ర సిబ్బంది పంటకాలం మొత్తం రైతు సంఘాలకి దగ్గరలో ఉంటారు. ఎం.పి.ఇ.డి.ఎ./ఎన్.ఎ.సి.ఎ. గతంలో పనిచేసినటువంటి గ్రామాల నుండి ప్రముఖ రైతులను వారి అనుభవాలను పంచుకోవడానికి కొత్త గ్రామాలకి ఆహ్వానిస్తారు. సాధ్యపడిన సందర్భాల్లో రైతులు ముఖాముఖి సమాచారాన్ని పంచుకోవడం కోసం రైతులకు ఇతర గ్రామాలకు క్షేత్ర సందర్శనలను ఏర్పాటు చేయడం జరిగింది. పంటకాలం విజయవంతంగా ముగిసిన సమయంలో ఆ విజయాన్ని పదుగురికీ తెలియచెయ్యడానికి సంఘాలు రైతు క్షేత్ర దినోత్సవాలు జరిపాయి. మార్కెట్ అవసరాల గురించీ, సంఘాల ద్వారా ఉత్తమ ఆచరణ పద్ధతులను అమలు చేయడంవలన కలిగే ప్రయోజనాలను గురించి రైతులకు తెలియచెప్పడానికీ, గ్రామస్థాయి సమావేశాలలో విస్తృతమైన అవగాహనా కార్యక్రమాలు జరిపారు. 2007–2008 సంవత్సరకాలంలో దాదాపు 5,000 మంది రైతులకు పైగా 251 గ్రామస్థాయి సమావేశాలు నిర్వహించారు. ఉత్తమ ఆచరణ పద్ధతుల గురించీ, సంఘాల ఏర్పాటు ద్వారా వాటిని అమలు చేయడం గురించీ, మార్కెట్ అవసరాలూ రైతులందరికీ సవివరంగా విశదీకరించడం జరిగింది. ఈ ప్రక్రియలో సంఘంలోని వారికి ప్రయోజనం చేకూర్చే ఉద్దేశ్యంతో పని చేయడానికి ఇష్టపడిన వ్యక్తులు ఒక్కో సంఘంలో నాయకులుగా ముందుకు వచ్చారు.

### సంభందిత వ్యక్తులు పరస్పరం మాట్లాడుకోవడం, పని చేయడం

ఈ ప్రాజక్టులో పాలుపంచుకోవడానికి భారత ప్రభుత్వం స్థానిక, జాతీయ, ప్రాంతీయ, అంతర్జాతీయ సంస్థలకు అవకాశం ఇచ్చింది. భారత దేశంలో ఎం.పి.ఇ.డి.ఎ., రాష్ట్ర మత్స్య శాఖ, ఐ.సి.ఎ.ఆర్. మరియు దాని అనుబంధ సంస్థలు, ముఖ్యంగా సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ అక్వాకల్చర్ (సి.ఐ.బి.ఎ.), ఆల్ ఇండియా ష్రింప్ హేచారీ అసోషియేషన్స్, సీ ఫుడ్ ఎక్సపోర్టర్స్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా, విద్యాసంస్థలైన మంగుళూరు ఫిషరీస్ కళాశాల, ఎ.సి.ఐ.ఎ.ఆర్. మరియు అంతర్జాతీయ ఆహార సంస్థ

(ఎఫ్.ఎ.ఓ.) వంటి సంస్థలు అన్నీ వివిధ పాత్రలను పోషించాయి. రైతులను హాచారీలతోనూ, ఇన్పుట్ సప్లయర్లతోనూ, ప్రాసెస్సింగ్ చేసేవారితోనూ, శాస్త్రజ్ఞులతోనూ, పరిశోధనా సంస్థలతోనూ, ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు మరియు ఇతర సంస్థలతోనూ అనుసంధానం చేస్తున్నారు. అంతకుముందు రుణ సౌకర్యం లేని చిన్నకారు రైతులకి చాలామందికి, ఈ సంఘాలను మార్కెట్లతో అనుసంధానం చేయగానే వర్కింగ్ కాపిటల్ (నిర్వహణ పెట్టుబడి) నిమిత్తం బ్యాంకులు రుణాలు అందచేసే అవకాశం ఉంది. క్లబ్బుల ఏర్పాటునూ, ఉత్తమ ఆచరణ పద్ధతుల అమలును ఆరంభించడానికి ఎం.పి.ఇ.డి.ఎ. సంఘాల పథకం రూపేణా ఆర్థిక తోడ్పాటు అందిస్తోంది. క్షేత్రాల నుండి విలువైన సమాచారం పరిశోధనా సంస్థలకు చేరుతోంది.

## ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కారణాలు

ఈ కార్యక్రమంలో అవలంభించిన విధానం విజయవంతం కావడానికి ఎన్నో అంశాలు తోడ్పడ్డాయి. వాటిలో ముఖ్యమైనవి:

అ) సాధికారత కలిగిన చిన్న తరహా రైతులు

ఆ) చిన్న తరహా రైతుల మార్కెట్ అవసరాలను తీర్చడానికి తగిన మోడల్

ఇ) సుస్థిర రొయ్యల పెంపకానికి తోడ్పడడం

ఈ) సంబంధిత వ్యక్తులు పరస్పరం మాట్లాడుకోవడం, పని చేయడం

ఉ) ఎన్.ఎ.సి.ఎ. సభ్యదేశాలు ఈ మోడల్‌ను ఆమోదించడం

ఊ) తనకుతాను వృద్ధిచెందే స్వభావంగల మోడలు

### ఫలితాలు

ఈ క్లస్టర్ పద్ధతి 2002లో 5 మంది రైతులు పాటించగా, 2006లో ఆ సంఖ్య అయిదు రాష్ట్రాల (ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక, ఒరిస్సా, గుజరాత్, తమిళ్ నాడు) లోని 28 ఆక్వాక్లబ్బులకి చెందిన 730 రైతులకి (813 హె.) చేరింది. ఈ కార్యక్రమం ద్వారా బి.ఎం.పి.ల రొయ్యల ఉత్పత్తి 2002 లో 4 టన్నుల నుండి 2006 సంవత్సరంలో 870 టన్నులకు పెరిగింది.

చిన్ని, చిన్ని శాస్త్రీయమైన క్షేత్ర స్థాయి పద్ధతులు (ఉదా. బి.ఎం.పి. లు), భాగస్వామ్య పద్ధతిలో క్లస్టర్ల విధానంలో రొయ్యల పెంపకాన్ని చేపట్టడం వలన క్లస్టర్ క్షేత్రాలలో వ్యాధుల ముప్పు గణనీయంగా తగ్గింది. 2003 లో ప్రదర్శనా క్షేత్రాలలో రొయ్యల వ్యాధులు 82 % కాగా, 2006 లో అవి 17 % వరకూ తగ్గాయి. అదే సమయంలో ప్రదర్శనేతర క్షేత్రాలలో వ్యాధుల అదుపు అంతంత మాత్రంగానే ఉంది. చుట్టుపక్కల ఉన్న ప్రదర్శనేతర క్షేత్రాలతో పోలిస్తే ఉత్పత్తిలో 30 % పెరుగుదల, రొయ్యల సైజులో 8 % ఎదుగుదల, బతికి ఉండడంలో 30 % మెరుగుదల కనిపించాయి. సొసైటీ చెరువులోనుండి సేకరించిన 10 % రాండం (అనిర్దిష్ట) బి.టి. శాంపిళ్ళు ఆంటీబయాటిక్స్ పరీక్షలో పాసయ్యాయి.

బి.ఎం.పి.లు అనుసరిస్తున్న రైతులకు లాభం ఎక్కువ, సాగు ఖర్చు తక్కువ. అంతేకాక నిషేధించబడిన ఏ రసాయనాలూ వాడకుండా నాణ్యమైన, ట్రేసబిలిటీ గల రొయ్యలను ఉత్పత్తి చేయగలుగుతున్నారు. 2006లో ప్రదర్శనాక్షేత్రాలలోని రైతులు పెట్టుబడి పెట్టిన ప్రతి పెయ్యి రూపాయలకీ ఇంచుమించు 520 రూపాయల దాకా లాభం పొందారు. ఈ కార్యక్రమం వలన అక్వాకల్చర్‌కి సంబంధించిన ఇతర ఇబ్బందులు కూడా తగ్గాయి. వనరులను (శక్తి మరియు మేత) సమర్ధవంతంగా వినియోగించడంవలనా, తగ్గించిన రసాయనాల మరియు ఆంటీబయాటిక్స్ వాడకం, తగ్గిన సెడిమెంట్ (మడ్డి) విసర్జన మరియు నీటిని మార్చడం వంటివాటి వలనా కాలుష్యం తగ్గి, పర్యావరణ సమస్యలు కూడా తగ్గాయి. వీటికి తోడు వదిలిపేయబడ్డ చెరువులను కూడా పునరుద్ధరించడం జరుగుతోంది.

సామాజిక బాధ్యత కూడా పెరిగింది. తగ్గిన జీవనోపాధుల ముప్పు, జీవభద్రత మీద పెరిగిన అవగాహన, క్లస్టర్ రైతులలో పర్యావరణం పట్ల పెరిగిన చిత్త శుద్ధి అన్నవి ఈ సంఘటిత పెంపకం వలన కలిగే సామాజిక ప్రభావాలు. క్లస్టర్ రైతులలో ఈ పెరిగిన సామాజిక బాధ్యతను పెల్లడి చేసే ముఖ్య సూచికలు: వారం వారం జరిగే సమావేశాలలో రైతులు విధిగా సమాచారాన్ని పంచుకోవడం; కాంట్రాక్టు హాచారీ విత్తన ఉత్పత్తి వ్యవస్థలో ఎంపిక/పరీక్ష చేసుకున్న విత్తనాల కొనుగోలులో సహకారం; ఉమ్మడి సదుపాయాలను పంచుకోవడంలో – ఇన్లెట్సును, డ్రైనులను లోతు చేసుకోవడంలో పెరిగిన సహకారం. ఈ ప్రయత్నం చిన్నకారు రైతులకు అనుకూలమైన విధానాలను రూపొందించే దిశలో మార్పును తీసుకుని రావడంలో ఇతోధికంగా సహాయపడింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వంద సొసైటీలు నమోదు కాగానే సొసైటీ రైతులు అందరూ రాష్ట్ర ముఖ్య మంత్రికి చిన్న తరహా రొయ్యల రైతులకు అనుగుణంగా విధానాలలో మార్పులు చేయమని కోరుతూ ఒక వినతి పత్రాన్ని అందచేశారు. అక్వాకల్చర్ సొసైటీలు నమోదైన తర్వాత, సుస్థిరమైన రొయ్యలకు అవసరమైన ఆచరణ పద్ధతులను అవలంభించేందుకు వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఎం.పి.ఇ.డి.ఎ. ద్వారా 10, 11 వ ప్రణాళికాకాలంలో 25,000,000 రూపాయల మొత్తంతో ఒక పథకాన్ని అమలు చెయ్యడానికి ఆమోదం తెలిపింది.

### తనకుతాను వృద్ధి చెందే స్వభావంగల మోడలు

భాగస్వామ్య పద్ధతిలో సంఘటితంగా సాగు చేసే విధానంలో రైతుల నమ్మకం పెరగడం వలన ఇటీవల భారత దేశమంతటా ఎన్నో రైతు సంఘాలు ఏర్పడడం మనం చూస్తూనే ఉన్నాం. క్రమంగా ఈ భావన బలం పుంజుకుంటోంది. రొయ్యల రైతులుగా రాణించాలంటే వారు సంఘటితం కాక తప్పదన్న నమ్మకం పెంపకందార్లలో పెరగడం వలన క్లస్టర్ల ఏర్పాటు చురుకుగా సాగుతోంది. 'మేము ఒక బృందంలాగ ఉండి, మేము ఒక్కటిగా ఉంటే మమ్మల్ని ఇబ్బంది పెడుతున్న సమస్యలను పరిష్కరించుకోవడానికి మేము ఏదైనా చెయ్యగలుగుతాము. కానీ ఒక్కరుగా అయితే, అదీ రొయ్యల సాగులో ముందుకి సాగలేం' అని అంటారు ఒక రైతు సమిష్టి సాగులో వారికిగల నమ్మకాన్ని వివరిస్తూ. భారతదేశంలో గ్రామస్థాయి కార్యాచరణలో వ్యక్తిగత ప్రయత్నాలకన్నా రైతుల సంఘటిత చర్యలు వారి బాగుకు ఎంతో తోడ్పడుతున్నాయని తేటతెల్లమైంది.

రైతులను సంఘాలుగా ఏర్పరచడం వ్యక్తిగత ఉత్పత్తిదారులకు ఈ విధమైన ప్రయోజనాలను కలుగచేస్తోంది:

- మార్కెట్లలో వారి రాబడి, ఆత్మ గౌరవం, బేరమాడగల శక్తి ఇనుమడించాయి. సప్లయర్ల నుండి ఉత్పాదకాలు కొనేటప్పుడు, వారి ఉత్పత్తులను అమ్మేటప్పుడు వారి మార్కెట్ పవరు పెరుగుతుంది.
- భాగస్వాములు సమాచారాన్నీ, అనుభవాలనూ పంచుకోవడాన్ని క్లస్టర్లు పెంపొందిస్తాయి.
- సాగు నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం

- వారి భావాలను స్పష్టంగా ప్రకటించి, మార్కెట్లతో, మార్కెట్లను ప్రభావితం చేసే రాజకీయ, సామాజిక వర్గాలతో బాగా వ్యవహరించగలుగుతారు.
- ఆర్థిక సేవల అందుబాటు, నిధుల నిర్వహణా సామర్ధ్యం
- మార్కెట్లు, సేవలు, టెక్నాలజీలు, హక్కుల గురించిన సమాచార వినియోగానికవసరమైన పరిజ్ఞానం మరియు సాధనాలు.
- ఆత్మ గౌరవం, సామాజిక గౌరవం, అధికారులు, ఇతరులతో సంబంధ బాంధవ్యాలు.
- అన్ని విషయాలు తెలిసున్న రైతుల వలన, సొసైటీ ఏర్పాటు గురించి పెరిగిన అవగాహన కారణంగా, ఇంకా ఎంతోమంది రైతులు తమని కూడా సోసైటీలుగా ఏర్పరచమని ఎన్.ఎ.సి.ఎ. ను కోరుతున్నారు.

## భవిష్యత్తులో

చిన్నకారు రొయ్యల పెంపకందార్లు ముందుకు కొనసాగుతూ ఉండాలంటే అభివృద్ధిపైపు పయనానికి మనకు మరో కొత్త మార్గం కావాలి. అదే విధంగా చిన్నకారు రైతు బృందాలు దారిద్ర్య నిర్మూలనా ప్రయత్నాల వలన ప్రయోజనాలను పొందాలంటే పబ్లిక్, ప్రైవేటు సంస్థలతో వారికున్న సంబంధ బాంధవ్యాల స్థితి మారాలి. సమాచారాన్నీ, సేవలనూ, నిబంధనలనూ రైతులు నిశ్చేష్ట గ్రహీతలుగా అందుకుంటున్న పరిస్థితినుండి వారి అభివృద్ధికి వారే పూర్తిగా బాధ్యత తీసుకునే స్థితికి ఎదగాలి. పబ్లిక్, మరియు ప్రైవేటు సంస్థలను వనరులు ఇచ్చేవారిగా ఉపయోగించుకోవాలి.

భారత దేశంలో వేలాది ఆక్వాకల్చర్ ఉత్పత్తిదారులతో సంబంధం కలిగిఉండి, ఈ రంగం యొక్క సుస్థిరాభివృద్ధికై క్షేత్ర స్థాయిలో ప్రణాళికను రూపొందించడంలో వారికి సాయపడడం అంత చిన్న విషయం ఏమీ కాదు. ఉత్పత్తిదారుల నుండి వినియోగదారులవరకూ సప్లై గొలుసులో ఉన్నవారందరూ అంకిత భావంతో కృషి చేస్తేనే ఇది సాధ్యపడుతుంది. రైతులకు, ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న మార్కెట్ వ్యవస్థలో, ఆర్థికంగా, సామాజికంగా ముందుకి వెళ్ళడానికి బృందాలు అందివ్వగల శక్తి చాలా అవసరం. చిన్న రైతుల క్లస్టర్లను సుస్థిరతపై దృష్టి గల కొనుగోలుదారులతో అనుసంధానం చెయ్యడం చిన్న రైతుల జీవనోపాధులకు సుస్థిరతను కల్పించడంలో ఎంతో తోడ్పడుతుంది. సంఘాలు రొయ్యలను ఉత్పత్తి చేసి, వాటిని ఒక ప్రత్యేకమైన బ్రాండ్ పేరుతో అమ్మి, తద్వారా ఆ ఉత్పత్తికి ఒక ప్రీమియం ధర వచ్చేలా చేసాయి. ఈ కారణంగా కొనుగోలుదారుల అభిరుచుల మేరకు అత్యంత నాణ్యమైన, రసాయన రహిత, ట్రేసబుల్ రొయ్యలను నిలకడగా సరఫరా చేసే విధంగా రొయ్యల పెంపకం చేపట్టడానికి రైతులు ప్రేరణ పొందుతారు. ఈ సొసైటీ ఉత్పత్తికి మార్కెట్లో లభించే గుర్తింపు ‘సుస్థిర అక్వాకల్చర్’ అన్న సందేశాన్ని భారతదేశం నలుదెసలా వ్యాపింపచేయడానికి తోడ్పడి, రొయ్యల రంగాన్ని సుస్థిరంగా చేయడానికి సహాయపడుతుంది. భారతదేశంలో చిన్న రైతుల జీవనోపాధులకు తోడ్పడేవిధంగా ఆక్వా కల్చర్ రంగం ఒక కొత్త రూపును సంతరించుకుంటుంది.

**N.R. Umesh, A.B.C. Mohan, G. Ravibabu, P.A. Padiyar, M.J. Phillips, C.V. Mohan and B.V. Bhat**
National Centre for Sustainable Aquaculture,
69–17-8, SBI Officers Colony, Rajendra Nagar,
Kakinada-533003, AP, India

E-mail: nacsa.hq@gmail.com

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 11, సంచిక 4
డిసెంబర్, 2009

## LEISA India in regional languages

With an increasing demand from our readers for local language editions, LEISA India is now being brought out in five language editions – Hindi, Tamil, Kannada, Telugu and Oriya. These regional editions include translations of selected articles and are published twice a year – June and December.











▬ బిశ్వమోహన్ మొహంతీ

# బిహన మా - `విత్తన తల్లులు'



▮ మిశ్రమపంట విధానంలో విత్తనాలను చల్లడం

ఒరిస్సా `విత్తన తల్లులు' చిరుధాన్యాల ఆధారిత వ్యవసాయ వ్యవస్థను పునరుద్ధరించడంలో కీలక పాత్ర వహించారు. స్థానికంగా లభ్యమయ్యే విత్తనాల గురించి అపారమైన జ్ఞానం కలిగి ఉండడం వలన వీరు స్థానిక, సాంప్రదాయ విత్తన రకాలను గుర్తించి, పరిరక్షించి, వ్యాప్తి చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారు.

ఆదివాసి తెగల జీవనం - ఒరిస్సా మల్కన్గిరి జిల్లాలోని కోయ, కంధమల్ జిల్లా లోని కొంధ్ తెగలు, ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడతారు. వీరు అనాదిగా ఏడాది పొడవునా వారి ఆహార అవసరాలు తీర్చే విధంగా చాలా రకాల చిరుధాన్యాలు పండిస్తున్నారు. వ్యవసాయ సుస్థిరత అంటే లక్ష్యం ఉన్న స్థానిక ప్రజలు స్థానిక వైవిధ్యాన్ని పోషించి, పరిరక్షించేందుకు, వివిధరకాల పంటలను పండిస్తూవస్తున్నారు. ఈ ప్రాంతంలోని ఆదివాసీలు వారి ఆహార అవసరాలకూ, కలపేతర అటవీ ఉత్పత్తులకూ అడవుల మీద ఆధారపడతారు.

గత కొన్నేళ్లుగా అడవులు వేగంగా అంతరించిపోతుండడం వలన ఆదివాసి జీవనాలు దెబ్బతిన్నాయి. ఎక్కువ ఖర్చుతో కూడిన బాహ్య ఉత్పాదకాల వ్యవసాయం కూడా వీరి సేద్యపు పద్ధతుల మీద ప్రభావం చూపడం మొదలుపెట్టింది. వైవిధ్యభరితమైన వ్యవసాయ వ్యవస్థల స్థానంలో చాలావరకూ వరి, ఇతర వాణిజ్య పంటల ఏకపంట విధానాలు చోటుచేసుకున్నాయి. ఈ మారుతున్న నేపథ్యంలో కుటుంబాలకవసరమైన ఆహారాన్ని సమకూర్చడం గృహిణులకు పెద్ద సమస్యగా మారింది. వారు సాగు చేసే వరి ఒక్కటే వారి గృహావసరాలను, పోషకావసరాలనూ తీర్చలేదు కదా.

2006 లో ఒరిస్సా - ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ & ఇంటెగ్రేటెడ్ సోషల్ సర్వీస్ ఆక్టివిటీస్ అనే స్థానిక ప్రభుత్వేతర సంస్థ, స్థానిక ప్రజలు వారి పరిజ్ఞానం మీద ఆధారపడే సాంప్రదాయ వ్యవసాయ వ్యవస్థలను పునరుద్ధరించడానికి పూనుకుంది. స్థానిక విత్తనాలతో, తక్కువ ఖర్చుల్లో, సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంభించడానికి వారికి తోడ్పడడంపై సంస్థ దృష్టి పెట్టింది.

### బిహనా మా:

స్థానిక విత్తనాలను పోషించడంలో ఆదివాసీ స్త్రీలు ప్రముఖ పాత్ర వహిస్తారు. వీరికి విత్తనాల గురించి అపారమైన పరిజ్ఞానం ఉంటుంది. వారి ఇంటి పెరళ్ళలోనూ, వారి పొలాల్లో మిశ్రమపంటగానూ ఇప్పటికీ, కొంతమంది స్త్రీలు రకరకాల చిరుధాన్యాలను పండిస్తున్నారు. వీరిని అందరూ `బిహనా మా' (విత్తన తల్లులు) అని వ్యవహరిస్తారు.

సాంప్రదాయ విత్తనాలను పునరుద్ధరించడంలో ఈ విత్తన తల పాత్ర, ప్రాముఖ్యత గుర్తించిన లోక్ సంఘటన్ అనబడే నాలుగు స్థానిక రైతు సంస్థలు వీరి పాత్రకు మరింత హోదాను తేవాలనుకున్నారు. ఈ ప్రాంతంలో విత్తనాల గురించిన పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి 2006 సంవత్సరంలో 28 ఆదివాసి స్త్రీలను ఎంపిక చేసారు. గ్రామస్తులకి స్థానిక రకాలను గుర్తించడంలో సహాయపడి, మిశ్రమ పంటలవలన లాభాలను వారికి తెలియచెప్పి, వారిలో వారు విత్తనాలను ఇచ్చి పుచ్చుకునేలా చేయవలసిన బాధ్యతను ఈ విత్తన తల్లులకి అప్పచెప్పారు.

విత్తన తల్లులు గ్రామాలలోని రైతులకు మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ, వారు విత్తనాలు ఇచ్చి పుచ్చుకునేటప్పుడు వివిధ రకాల విత్తనాలను గురించిన ముఖ్యమైన సమాచారం, వాటి లక్షణాలు, నాణ్యత, సాగు చేయు విధానం, నిలువచేసుకునే పద్ధతుల గురించి చెప్తారు.

### విత్తనాలను వృద్ధిచేయడం

ఆ ప్రాంతంలోని జీవవైవిధ్యం పెంపొందించడానికి విత్తన తల్లులు, రైతు సంఘాలు కలిసికట్టుగా కృషి చేసారు. విత్తన తల్లులు నిరంతరం మెరుగైన లక్షణాలుగల విత్తనాలను సేకరించి రైతులతో పంచుకున్నారు. అయితే రైతులకు కావలసిన అన్ని లక్షణాలూ ఈ సాంప్రదాయ విత్తనాలలో ఉండవు. కాబట్టి వాటిని మెరుగుపరచవలసిన అవసరం ఉంది. పైపెచ్చు విత్తన తల్లుల వద్దనున్న విత్తనాలు, వాటిని పండించాలనుకున్న రైతులందరికీ ఇవ్వడానికి సరిపోవు. కాబట్టి వీటిని రైతుల పొలాలలో పండించవలసి ఉంది. ఈ విత్తనాలను వృద్ధి చేయగల రైతులను గుర్తించడంలో రైతు సంఘాలు తోడ్పడాయి. సువాసనభరితమైన వరి, చిరు ధాన్యాలు, పప్పు దినుసుల రకాలను విత్తన తల్లులు, మరి కొంతమంది అగ్రగామి రైతులు పండించి, తర్వాత ఇతర రైతులతో పంచుకున్నారు. రైతులకు అవసరమైన

# పాదయాత్ర ద్వారా 'చాసి స్వరాజ్' జరుపుకోవడం

౨౦౦౮ ఫిబ్రవరి ౧౨ న ఝూరపల్లి గ్రామంనుండి సాంప్రదాయ విత్తనాలను ప్రోత్సహించేందుకు పాద యాత్ర మొదలయ్యింది. ఈ యాత్ర, లోపల లోపల ఉన్న ౫౫ ఆదివాసీ గ్రామాల గుండా కదిలి ౬౦ కిలోమీటర్ల దూరం సాగింది. ఈ పాదయాత్రలోని కార్యకర్తలు మామూలు ఆదివాసీ రైతులను, కొన్ని వీధి సమావేశాల ద్వారా ఆ ప్రాంతంలోని విత్తన వైవిధ్యాన్ని కాపాడే ప్రయత్నం చేయవలసిందిగా ప్రోత్సహించారు. పాదయాత్ర సాగే త్రోవలో స్థానిక రైతు సంఘాలు గ్రామ పంచాయతీ స్థాయి విత్తనాల జాతరను కూడా ఏర్పాటుచేయగా, గ్రామాలలోని మహిళలు వారి విత్తనాల కుండలతో వచ్చి ఒకరికొకరు విత్తనాలు ఇచ్చి పుచ్చుకున్నారు. ఈ పాదయాత్ర ౮ వ రోజున మల్కన్గిరిలో కమ్మ్యూనిటీ విత్తనాల జాతర జరుపుకోవడంతో ముగిసింది. ఈ జాతరలో ౫౦౦౦ మంది పాల్గొన్నారు. 'ఆదివాసీ విమెన్ సీడ్ కీపర్స్' (ఆదివాసీ విత్తన సంరక్షకురాళ్ళు) అన్న పుస్తకాన్ని విడుదలచేశారు.

తక్కువ వ్యవధి, వన్యమృగాలనుండి రక్షణ కల్పించే లక్షణాలు, చీడ పీడలను తట్టుకునే లక్షణాల వంటి అంశాలు ఆధారంగా ఈ విత్తనాలను ఎంపిక చేసారు. గత నాలుగు సంవత్సరాలలో 32 రకాల వరి, ఏడు రకాల చిరు ధాన్యాలు, 21 రకాల అరుదైన స్థానిక రకాల విత్తనాలు వృద్ధి చేయబడి, 800 మందికి పైగా రైతులు పంచుకున్నారు.

## జీవవైవిధ్య మాపింగు

గ్రామాలలోని ప్రజలకు నచ్చచెప్పి, ఆహార, అటవీ ఉత్పత్తులలోని అపారమైన వైవిధ్యాన్ని గుర్తించేలా చెయ్యడానికి విత్తన తల్లులు గ్రామాల్లో `జీవ వైవిధ్య మాపింగు' లో పాల్గొన్నారు. అటవీ వనరుల గురించి వారికున్న పరిజ్ఞానం అపారమైనదని విత్తన తల్లులు చాటుకున్నారు. తంగ్పల్లి, అదముంద గ్రామాలలోని మహిళలు అడవిలోనుండి సేకరించిన 25 రకాల ఆకు కూరలను ప్రదర్శనలో ఉంచారు. మరొకసారి, ఝూర్పల్లి గ్రామం లోని స్థానిక ప్రజలు ఆదివాసి ఇళ్ళల్లో ఉపయోగించే 53 వెదురు సరుకులను గుర్తించారు. ఇది చూసి స్ఫూర్తి పొంది ఈ రైతు సంఘాలు, ఇంకో ఆరు ప్రజా సంఘాలతో కలిసి, స్థానిక కుటుంబాలు ప్రతి రెండు సంవత్సరాలకూ వెదురు మొలకలను నరికి వేసే పద్ధతిని మానివేసేలా `సేవ్ బాంబూ' (వెదురును రక్షించండి) అన్న ఉద్యమాన్ని మొదలుపెట్టారు. ఈ గతిలో విత్తన తల్లులు, మరియు ఇతర ఆదివాసి స్త్రీలు తెలిపిన విజ్ఞానాన్నంతా జీవ వైవిధ్య రిజిస్టర్లలో పొందుపరిచారు. ఇప్పుడు ఇరవైరెండు కమ్యూనిటీ జీవ వైవిధ్య రిజిస్టర్లున్నాయి.

## పంటల వైవిధ్యాన్ని పెంచడం

అనాదిగా ఆదివాసీ తెగలు `పోడు వ్యవసాయాన్ని' పాటిస్తున్నారు. ఈ పద్ధతిలో కుటుంబాలు కొంత మేర అడవిని నరికి, ఏడాదికోసారి భూమిని దున్ని, చిక్కుడు, పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాల వంటి రకరకాల పంటలను రకరకాల మేళనాలలో పండిస్తారు. ఈ ప్రాంతంలో అన్నింటికన్నా ముఖ్యమైన వ్యవసాయ పద్ధతి ఏమిటంటే చిరు ధాన్యాల ఆధారంగా మిశ్రమ పంట విధానం పాటించడం. ఈ పద్ధతిలో 12 –21 రకాల ఆహార పంటలను అడవి దారి వెంబడే ఉన్న భూములలో పండిస్తారు.

సాంప్రదాయ పోడు వ్యవసాయం అందించిన స్ఫూర్తితో వారి భూములలో మిశ్రమ పంట విధానం యొక్క అవసరాన్ని వృద్ధ రైతులు గుర్తించారు. సంవత్సరం పొడవునా నిలకడైన ఆహార సరఫరా ఉండే విధంగా 678 కుటుంబాలు మిశ్రమ పంట విధానాన్ని తిరిగి చేపట్టేలా విత్తన తల్లులు కృషి చేశారు. రైతులు మినుము, కంది, రాజ్మా చిక్కుళ్ళు వంటి పప్పు ధాన్యాలు, మొక్క జొన్న, వరి, జొన్న వంటి కాయ ధాన్యాలు పండించారు. కొంతమంది రైతులు కొర్రలు, రాగులు వంటి చిరు ధాన్యాలను బెండకాయ, రాజ్మా వంటి కూరగాయ పంటలతో కలగలిపి వేశారు.

వివిధ రకాల విత్తనాల లభ్యతను తెలుసుకునేందుకు మల్కన్గిరిలో ఒక గ్రామస్థాయి విత్తన మాపింగు జరిగింది. విత్తనాల లభ్యత బట్టి గ్రామాలలో రైతు బృందాలు విత్తనాలను ఇచ్చిపుచ్చుకుని, మిశ్రమ పంటలను మొదలుపెట్టేలా ప్రోత్సహించడం జరిగింది. ఒక మూడేళ్ళ కాలంలో ఈ క్రమంలో కేవలం 47 కుటుంబాల నుండి, 19 రకాల చిరు ధాన్యాలను 500 మందికి పైగా రైతులకు చేరవేసింది. రైతులు కాలాజీరా మరియు మచ్చకంటి అనే సాంప్రదాయ వరి రకాలను తీసుకుని వచ్చి ఇతరులతో పంచుకున్నారు. తమ సభ్యులు 100 ఎకరాలకు పైగా భూమిని సరిదిద్ది మిశ్రమ పంటలను పండిస్తున్నారని కమ్యూనిటీ సీడ్ ఫెయిర్ కన్వీనర్ శ్రీ బిజయ్ అన్నారు.

చిరుధాన్యాల ఆధారంగా పునరుద్ధరింపబడిన వ్యవసాయ వ్యవస్థవలన 739 ఆదివాసీ కుటుంబాలకి (2008లో మల్కనగిరి బ్లాక్‌లో) వారు వేసిన 6–14 పంటలలో కనీసం రెండు పంటలైనా వారి చేతికి వచ్చాయి. ఆ సంవత్సరం చాలావరకూ, మామూలు పొలాలలో ఒక్క పంట కూడా పండలేదు.

కుటుంబాలకు పోషకాహార భద్రతను కలుగచేయడంలో మహిళలు కీలక పాత్రను పోషిస్తారు. సంవత్సరాలకు సరిపోయే విధంగా వారు ఒక సీజను పంటను వారి ఇళ్ళల్లో అయిదు నుండి పదేళ్ళపాటు దాచి ఉంచుతారు. వారు వారి ఇళ్ళ పెరళ్ళలో అన్ని రకాల కూరగాయలూ పెంచుతారు. వీటిలో వారు తాగడానికి పనికివచ్చే మొక్కలు కూడా ఉంటాయి. గ్రామంలోని అన్ని ఇళ్ళవాళ్ళూ మంచి పోషక విలువలుకల కూరగాయ మొక్కలను పంచుకోవడానికి 22 మంది స్థానిక మహిళలు కూరగాయల నర్సరీలను పెంచుతున్నారు. ఇలా ఇళ్ళల్లో పెరిగే మొక్కలూ, విత్తనాలూ ఒకరితో ఒకరు పంచుకోవడానికి విత్తన తల్లులు దోహదపడ్డారు.

## కమ్యూనిటీ సీడ్ ఫెయిర్ (సమాజ విత్తనాల జాతర)

విత్తన తల్లులూ, మామూలు రైతులూ వారి విత్తన వైవిధ్యాన్ని పెంచుకోవడం కోసం, రైతు సంఘాలు 2007 నుండీ గ్రామ విత్తనాల జాతరలను నిర్వహిస్తున్నారు. ఖరీఫ్ సీజను కోతలు అవ్వగానే జరిగే ఈ సంతల్లో విత్తనాలతో బాటు వారి వారి అనుభవాలూ



పంచుకుంటారు. రక రకాల విత్తనాలనూ, ఆ ప్రాంతంలో లభించే విస్తారమైన సహజ సంపదనూ విత్తన తల్లులు ప్రదర్శిస్తారు. విత్తన తల్లుల అధ్వర్యంలో వందలాది రైతు మహిళలు జీవవైవిధ్యం యొక్క గొప్పదనాన్ని తెలియచేయడానికి రకరకాల విత్తనాల మచ్చులను ప్రదర్శిస్తారు. ఎన్నోచోట్ల నుండి ఎంతోమంది రైతులు ఈ సంతకు వచ్చి అన్ని రకాల విత్తనాలను ఇచ్చి పుచ్చుకుంటారు.

ఉదాహరణకి, 2009లో మల్కన్గిరిలో జరిగిన విత్తనాల జాతరలో రాష్ట్రంలోని ఆరు జిల్లాల నుంచి రైతులు ఉత్సాహంగా వచ్చి వారి వారి విత్తనాలతో ఈ సంతలో పాల్గొన్నారు. ఈ సంతలో మొత్తం 231 మంది రైతులు స్థానిక సుగంధభరిత వరి విత్తనాలను పంచుకున్నారు. నలభై ఏడుమంది ఆదివాసీ రైతులు సర్టిఫైడ్ విత్తనాల స్థానే క్వింటాలుకి రూ. 1400 – 1700 చొప్పున 60 క్వింటాళ్ళ సుగంధభరిత వరి రకాలు (కాలాజీరా, సముద్రబలి, ఆత్మసితల వంటివి) కొన్నారు.

అడవులను రక్షించాల్సిన అవసరాన్ని గురించి ప్రజలకు చెప్పడానికి కూడా ఈ విత్తనాల జాతరనే వేదిక చేసుకోవడం జరిగింది. 2009లో జరిగిన మల్కన్గిరి విత్తనాల జాతరలో రంగినిగుడ కి చెందిన దాదాపు ముప్పై మంది ఆదివాసీ మహిళలు అక్కడి చుట్టుపక్కల అడవులనుండి సేకరించిన 105 రకాల ఔషధీయ మొక్కలు (పంటలు, మొక్కలు, వేళ్ళు, పండ్లు, గింజలు, బెరడు, చెక్క, మొక్కలనుండి కారే పాలు) ప్రదర్శించారు. వీటితో బాటు ఎనిమిది రకాల ఆకుకూరలు, పుట్టగొడుగులు, జీడిపప్పు, విప్ప వంటివి కూడా ప్రదర్శించారు.

## ఈ సాంప్రదాయాన్ని నలుదెసల వ్యాప్తి చేయడం

ఈ బిహన మా లేదా విత్తన తల్లుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. మూడేళ్ళ కాలంలో 73 మంది విత్తన తల్లులు ఇంచుమించు 2,800 చిన్న రైతులను కలిసి వారు సాంప్రదాయ విత్తనాలకు, సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులకు మారేందుకు సహాయపడ్డారు. ఈ మహిళలు జిల్లా స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ అధికారికంగా జరిగే ఎగ్జిబిషన్లలో `ఫుడ్ మేలా'లను నిర్వహించడం ద్వారా ఆదివాసి ఆహారం యొక్క గొప్పతనాన్ని మామూలు సమాజంలోనివారికి తెలియచెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. గ్రామ స్థాయిలో విత్తనాల సంతలను, ఆహార పండుగలను, ప్రదర్శనలను నిర్వహించడం ద్వారా వీరు చిరు ధాన్యాలకూ, స్థానిక ఆహారాలకూ ఒక సముచితమైన స్థానాన్ని కల్పిస్తున్నారు. ఆహార వైవిధ్యాన్ని గురించిన ఇతర విషయాలను చర్చించడానికి కూడా ఇవి వేదికలుగా మారుతున్నాయి.

**Biswamohan Mohanty**
Secretary
Organisation for Rural Reconstruction &
Integrated Social Service Activities (ORRISSA)
No 40/570, Laxmi Vihar, Po. Sainik School,
Bhubaneswar-751 005
Orissa, India.

E-mail: biswamohanm@gmail.com

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 11, సంచిక 3
సెప్టెంబర్, 2009



లీసా ఇండియా
LEISA

తెలుగులో ఈ సంచికను ఇండియా డెవలప్‌మెంట్ గేట్‌వే ఇనిషియేటివ్ వారి భాగస్వామ్యంతో లీసా ఇండియా టీమ్ వారు ప్రచురించారు. ఎయమ్ఇ సంస్థ చిరునామా : ఎయమ్ఇ సంస్థ, నం. 204, 100 ఫీట్ రింగ్ రోడ్, మూడవ స్టేజ్, బనశంకరి, బెంగళూరు – 560 085